




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 248 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 15 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 248 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 15 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur








# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 248 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 15 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 248 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 15 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి

- తాను బ్రేక్ ఫాస్ట్ లో ఏం తింటాడో చెప్పిన సీఎం చంద్రబాబు
- విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- తాను ఉదయం పూట కేవలం ఆమ్లెట్ మాత్రమే తింటానని వెల్లడి
- ప్రొటీన్ ఫుడ్ కు ప్రాధాన్యత పెరుగుతోందని వివరణ



పెన్ పవర్ డెస్క్: ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్‌లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం వచ్చిందని చెప్పారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం చేసుకున్నామన్నారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెక్ ఏఐ కాంక్లేవ్‌కు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోంది. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తున్నాం. నేను ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటా.. అనునిత్యం కొత్త విషయాలు తెలుసుకుంటా. సాంకేతికత ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది. సాంకేతిక యుగంలో సమర్థత పెంచుకోవాలి. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు ఉన్నారు.. అందులో తెలుగువాళ్లే అధికం. నా ఆలోచన ఒకటే. మనం బాగుంటేనే చాలదు.. తిరిగి సమాజానికి ఇవ్వాలి" అని చంద్రబాబు అన్నారు.

**తాను బ్రేక్ ఫాస్ట్ లో ఏం తింటాడో చెప్పిన సీఎం చంద్రబాబు**

దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు బియ్యం అందుబాటులోకి వచ్చాయని, అంతకుముందు చాలా ప్రాంతాల్లో ప్రజలు జొన్నలు, రాగులు వంటి వాటినే ప్రధాన ఆహారంగా తీసుకునేవారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల ఆహారపు అలవాట్లు కూడా గణనీయంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్ లో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆసక్తికర అంశాలను పంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, చంద్రబాబు నాటి పరిస్థితులను వివరించారు. "కొన్ని ప్రాంతాల్లో రాగి, మరికొన్ని ప్రాంతాల్లో జొన్నలు తినేవాళ్ళు. కానీ, మన నాయకుడు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయ్యాక రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టడంతో అందరికీ అన్నం తినే అవకాశం లభించింది. కరవు ప్రాంతాల్లో కూడా అప్పుడప్పుడే అన్నం తినడం ప్రారంభించారు" అని ఆయన తెలిపారు. అయితే, ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, బియ్యం అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "మనిషి

వివరాలు 11లో..

## రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

- దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు 16న మంత్రి లోకేశ్ శంకుస్థాపన
- ప్రజాప్రభుత్వంలో పెద్దఎత్తున తరలివస్తున్న పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు
- ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ తో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ

వివరాలు 11లో..

## గాజాలో దారుణం

### వైమానిక దాడిలో 48 మంది పౌరుల మృతి

- ఉత్తర గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, భారీ ప్రాణ నష్టం
- మృతుల్లో 22 మంది చిన్నారులు
- గాజాలో యుద్ధం ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసా గుతున్నాయి. ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరిల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై

వివరాలు 11లో..

## వైసీపీకి మరో భారీ షాక్.. కడప మేయర్ పదవి నుంచి తొలగింపు

- ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు
- వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు
- అవినీతి ఆరోపణల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం చర్యలు



పెన్ పవర్ డెస్క్:ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా వైసీపీ నేత, కడప మేయర్ సురేశ్‌బాబుపై ఏపీ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆయనను మేయర్ పదవి నుంచి తొలిగించింది. అవినీతి ఆరోపణలతో పాటు ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డిని అవమానించడం, కుటుంబ సభ్యులకు

వివరాలు 11లో..

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- సుప్రీంకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్
- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారోత్సవం
- హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ



పెన్ పవర్ డెస్క్:భారతదేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ (బీఆర్ గవాయ్) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నియామకంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 52వ చీఫ్ జస్టిస్ గా బాధ్యతలు చేపట్టారు. జస్టిస్ గవాయ్ ఈ పదవిని అలంకరించిన

వివరాలు 11లో..

## మాచర్ల మున్సిపాలిటీ చైర్మన్ గా తురకా కిశోర్ ను తొలగించిన కూటమి ప్రభుత్వం

- మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్ పదవి నుంచి తొలగింపు
- 15 కౌన్సిల్ సమావేశాలకు హాజరుకాని కారణంగా చర్యలు
- ఏపీ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 16(1)(కె) ఉల్లంఘనగా నిర్ధారణ
- మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- తురకా కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడి

వివరాలు 11లో..



పెన్ పవర్ డెస్క్:పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిశోర్‌ను ఏపీలోని కూటమి ప్రభుత్వం పదవి నుంచి తొలగిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. వరుసగా 15 కౌన్సిల్ సమావేశాలకు అతడు గైర్హాజరు కావడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.మున్సిపల్ పరిపాలనలో ఛైర్మన్ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం,

## సింధూ జలాలపై కాళ్ల బేరానికి పాకిస్థాన్!

### భారత్‌కు విజ్ఞప్తి చేస్తూ లేఖ

- సింధూ జలాల ఒప్పందంపై భారత్‌ను పునఃపరిశీలించమని కోరిన పాకిస్థాన్
- జలాల నిలిపివేతతో తీవ్ర కరవు తప్పదని పాక్ జలవనరుల శాఖ ఆందోళన
- ఈ విషయంపై చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ



పెన్ పవర్ డెస్క్:సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం,

వివరాలు 11లో..

## ఈతకు వెళ్లి చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు.. కడప జిల్లాలో తీవ్ర విషాదం

- బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లెలో ఘోరం
- వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన బాలురు
- నలుగురి మృతదేహాలను వెలికి తీసిన గజ ఈతగాళ్లు
- మరో మృతదేహం కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు

పెన్ పవర్ డెస్క్:వేసవి సెలవులకు బంధువుల ఇంటికి వచ్చిన చిన్నారులు ప్రమాదవశాత్తూ చెరువులో మునిగిపోయారు. ఈతకు వెళ్లి నీళ్లలో గల్లంతయ్యారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుందీ విషాదం.

వివరాలు 11లో..



## భూమికి అదే డెడ్ లైన్... జపాన్ పరిశోధకుల అధ్యయనం



పెన్ పవర్ డెస్క్:భూగోళం భవిష్యత్తుపై జపాన్‌లోని టోహో విశ్వవిద్యాలయ పరిశోధకులు ఆందోళనకరమైన విషయాలను వెల్లడించారు. సుమారు ఒక బిలియన్ (వంద కోట్ల) సంవత్సరాల తరువాత భూమిపై ప్రాణవాయువు అదృశ్యమవుతుందని, తద్వారా ప్రస్తుతం ఉన్న జీవరాశి మనుగడ అసాధ్యంగా మారుతుందని తమ అధ్యయనంలో తేల్చారు. నాసా కు చెందిన గ్రహ నమూనాలను ఉపయోగించి చేసిన ఈ పరిశోధన వివరాలు ప్రఖ్యాత సైంటిఫిక్ జర్నల్ 'నేచర్ జియోసైన్స్' లో 'ది ఫ్యూచర్ లైఫ్‌స్పాన్ ఆఫ్ ఎర్త్స్ ఆక్సిజనరేటెడ్ అట్మాస్ఫియర్'

వివరాలు 11లో..

- మరో 100 కోట్ల సంవత్సరాల్లో భూమిపై ఆక్సిజన్ మాయం
- జీవరాశి మనుగడ అసాధ్యం
- వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా మారనున్న సూర్యుడు

## శత్రు డ్రోన్లకు చెక్! 'భార్గవాస్త్ర' ప్రయోగం విజయవంతం

- స్వదేశీ కౌంటర్ డ్రోన్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'
- సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ అభివృద్ధి
- ఒడిశాలో విజయవంతమైన పరీక్షలు
- డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఛేదించనున్న భార్గవాస్త్ర



పెన్ పవర్ డెస్క్: దేశ రక్షణ రంగంలో మరో ముందడుగు పడింది. శత్రు డ్రోన్ల సమూహాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'భార్గవాస్త్ర' కౌంటర్ డ్రోన్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎస్‌డీఏఎల్)

వివరాలు 11లో..

పెన్ పవర్ ప్రకాశం



# మురుగునీరు గుంటలో పబ్లిక్ కొలాయి

పైపు లీకేజీతో పైపుల్లోకి చేరుతున్న మురుగునీరు.

కొళాయి కి సమీపంలో ఉన్న ఇంటిలో నుంచి లీకేజీ గుంటలోకి చేరుతున్న బట్టలు ఉతికిన మురుగునీరు

ఆందోళన వ్యక్తం చేస్తున్న గోపానిపల్లె ప్రజలు.

వేణుగోపాల స్వామి సమీప వీధులకు సౌకర్యం లేని నీరు.

మూడు రోడ్ల కూడలిలో ఉన్న పబ్లిక్ కులాయి వద్దకు వచ్చి నీరు పొందుతున్న దాదాపు 50 కుటుంబాల ప్రజలు.

నిలువ ఉంటున్న మురుగునీరు పైపుల లీకేజ్ గురించి పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు.

ఆవేదన వ్యక్తం చేస్తున్న గోపాన్నిపల్లె ప్రజలు.





**కొమరోలు పెన్ పవర్ మే 14**

మురుగు నీటి గుంటలో ఉన్న పబ్లిక్ కొళాయి నుంచి నీరు పట్టుకునేందుకు కోపాన్నిపల్లె ప్రజలు అవస్థలు పడుతూ తీవ్ర ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గోపాలపల్లి గ్రామానికి మీరు సరఫరా చేసేందుకు కొమరోలు వెలుపలగల గల చెరువులో మోటారు ఏర్పాటు చేసి పైపు లైన్ ద్వారా గోపానిపల్లెకు నీరు సరఫరా చేస్తున్నారు అయితే వేణుగోపాలస్వామి పరిసర ప్రాంతాల్లోని వీధులకు పైప్ లైన్ ఉన్నప్పటికీ నీరు ఎక్కకపోవటంతో దాదాపు 50 కుటుంబాల ప్రజలు ఆ వీధులకు దిగువన ఉన్న మూడు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటుచేసిన పబ్లిక్ కొళాయి వద్దకు వచ్చి నీరు పొందవలసి వస్తున్నది అయితే పబ్లిక్ కులాయి వద్ద ఏర్పాటుచేసిన గుంతలో నీరు నిలువ ఉంటూ మురుగునీరుగా మారుతున్నది. గుంతలో నీరు నిల్వ ఉంటుంది వల్ల కుక్కలు గేదెలు లాంటి జంతువులు పశుపక్షాదులు ఆ గుంతులో దిగి సేద తీర్చుకుంటున్నాయని ఆ గ్రామస్తులు చెబుతున్నారు. తప్పనిసరి పరిస్థితులలో ప్రజలు మురుగునీరు గుంతలో దిగి నీరు పొందుతున్నారు. అంతేకాక కొళాయికి సమీపంలో పైపు లీకేజీ ఏర్పడడంతో నీరు బయటికి వస్తున్నది. నీరు సరఫరా ఆగిపోగానే అదే మీరు మళ్ళీ పైపులను చేరుతున్నది. ఇక పైపు లీకేజీకి సమీపంలో ఉన్న గృహాల నుంచి వస్తున్న బట్టలు ఉతికిన మురుగు నీరు కూడా లీకేజీ ఉన్న గుంటలోనికి చేరుకున్నదని, దీనితో మురుగు నీరు అంతా పైపుల్లోకి చేరి నీరు సరఫరా అయ్యే సమయంలో మురుగునీరు కూడా నీటితో కలిసి కొళాయిలకు వస్తున్నదని ఆ గ్రామ ప్రజలు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ వీధులకు నీరు అందకపోవడంతో తప్పనిసరి పరిస్థితులతో పబ్లిక్ కొళాయి వద్దకు వచ్చి బిందెలతో నీళ్లు పొందవలసి వస్తున్నదని వేణు గోపాలస్వామి ఆలయ పరిసర ప్రాంత ప్రజలు చెబుతున్నారు. పబ్లిక్ కొలాయి ఏర్పాటుచేసిన వద్దకు కేవలం ఐదు ఆరు మీటర్ల దూరంలో మురుగునీటి కాలువ ఉన్నది. గుంట వద్ద నుంచి మురుగునీటి కాలువ వరకు చిన్నపాటి కాల్వ ఏర్పాటు చేసినా, కొళాయి వద్ద గల గుంతలో నిల్వ ఉంటున్న మురుగు నీరు పబ్లిక్ మురుగునీరు కాలువ లోనికి చేరే అవకాశం ఉన్నది .అయితే ఎన్ని పర్యాయాలు కొమరోలు గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేసిన ప్పటికీ లీకేజీ పైప్ గురించి కానీ, ఇళ్లలో నుంచి పైప్ లైన్ వరకు వస్తున్న బట్టలు ఉతికిన మురుగునీరు గురించి గానీ, కొళాయి వద్ద గల గుంతలో నిల్వ ఉంటున్న మురుగునీరు గురించి కానీ ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆ గ్రామస్తులు తీవ్ర నిరసన, ఆందోళన ,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున కొమరోలు గ్రామపంచాయతీ అధికారులు సత్వర చర్యలు తీసుకుని తమ గ్రామంలోని మూడు రోడ్ల కూడలిలో ఉన్న కొళాయి వద్ద నిల్వ ఉంటున్న మురుగునీరు పబ్లిక్ మురుగునీటి కాలువలోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు లీకేజ్ అవుతున్న పైపును మరమ్మతులు చేయాలని ,అలాగే పబ్లిక్ కులానికి సమీపంలో పై భాగాన ఉన్న గృహాల నుంచి బట్టలు ఉతికిన మురుగునీరు కొళాయి వద్దకు చేరకుండా తమ చర్యలు తీసుకోవాలని గోపానిపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి నిరసన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని ,అంతేకాక ఆరోగ్యాలతో చెలగాటమాడుకుంటున్న గ్రామపంచాయతీ అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయవలసిన పరిస్థితులు ఏర్పడగలవని ,ఆ గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.



# ఎమ్మెల్యే ఏలూరి చొరవ... ఉద్యాన రైతులకు అధునాతన సాగు

ఏలూరి కృషితో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ప్రభుత్వం వ్యవసాయ మంత్రికి పలుమార్లు విన్నవించిన ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు మండలంలో 250 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు

ఉచితంగా ఆయిల్ ఫామ్ మొక్కల పంపిణీ

ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 14**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు నియోజకవర్గం లోని మార్టూరు మండల ఉద్యాన రైతులు వినూత్న సాగుకు మారలేలా ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నుంచి పామాయిల్ సాగు చేపట్టేం దుకు ప్రత్యేక దృష్టి సారించ డంతో మార్టూరు మండల రైతాంగం 250 హెక్టార్లలో పామాయిల్ సాగు ఉద్యాన శాఖ గ్రీన్ సిగ్నల్ వెలువరిం చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ప్రభుత్వం రైతులు ఫస్ట్ ఫేస్ కింద సాగు చేసే ఈ 250 ఎకరాలకు సరిపడా మొక్కలను అజంతా సోయా సీడ్స్ లిమిటెడ్ సమకూర్చనుంది. ఒక హెక్టార్కు రూ.20 వేల విలువచేసే 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనుంది. అంతేకాక నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టార్కు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధానించింది. ఎమ్మెల్యే ఏలూరి వ్యవసాయ రంగంపై ఉన్న మక్కువతో మార్టూరు, బల్లికురవ మండలాల్లోని ఉద్యాన రైతులను ఆధునిక సాగుకు వైపు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ ఫామ్ సాగుకు మన ప్రాంతము అణువుగా మారనుంది. అంతేకాక ఇంపోర్టెడ్ మొక్కలు సాగు చేసే ఆయిల్ ఫామ్ రైతులకు మొక్కలు కొనుగోలు కోసం నూరు శాతం రాయితీగా రూ.29 వేలు అందజేయ నున్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం మార్టూరు మండలంలో ఆయిల్ ఫామ్ సాగుకు 250 ఎకరాల్లో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అన్నదాతల్లో ఆనందం తాండవిస్తోంది.

**ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి...**

అన్నదాతలు సాగును లాభ సాటిగా మార్చాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రతినిత్యం వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుడతారు. దీనిలో భాగంగా రైతులు కొత్త సాగు వైపు నడిపేందుకు రైతుల్లో చైతన్యం నింపుతున్నారు. గతంలో బొప్పాయి సాగుకు శ్రీకారం చుట్టి రైతులందరూ లాభాలు అర్జించేలా వినూత్న పద్ధతులు పాటించి రైతులకు ఆదర్శంగా నిలిచారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తో మార్టూరు బల్లికురవ మండలాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు సహకారం అందించాలని కోరారు. వ్యవసాయ శాఖకు పలుమార్లు లేఖలు సైతం రాశారు. ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి మేరకు మార్టూరు మండలంలో 100 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఎమ్మెల్యే ఏలూరికి రైతన్నలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



# ఈ విద్యా సంవత్సరం నుంచే బిసి బాలికల కాలేజీ హాస్టల్ ప్రారంభిస్తాం !!!

స్పందించిన గిద్దలూరు బిసి సహాయ సంక్షేమాధికారి సుబ్బారావు

ఎమ్మెల్యే అశోకరెడ్డి జోక్యం –పెన్ పవర్ కథనానికి స్పందన

**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

గిద్దలూరు పట్టణంలో ని బిసి బాలికల కాలేజీ హాస్టల్ ఈ విద్యా సంవత్సరం నుండే ప్రారంభిస్తామని , అందులో ఎలాంటి శతాబిశాలు లేవని బిసి సహాయ సంక్షేమాధికారి సుబ్బారావు తెలిపారు "ఈవిద్యా సంవత్సరం నుండైన బిసిబాలికల కాలేజీ హాస్టల్ ప్రారంభమయ్యేనా?? అన్న శీర్షిక తో పెన్ పౌరులో కథనం వెలువడిన నేపథ్యంలో ఎమ్మెల్యే అశోకరెడ్డి కార్యాలయం జోక్యం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడారు. దీంతో బిసి సహాయ సంక్షేమాధికారి సుబ్బారావు స్పందించి ఈ విద్యా సంవత్సరం నుండే బిసి బాలికల కాలేజీ హాస్టల్ ను ప్రారమిస్తామని, అడ్మిషన్లు కూడాతీసుకుంటామన్నారు. గిద్దలూరులో బిసి బాలికల కాలేజీ హాస్టల్ గత మూడేళ్ళుగా మూతపడిన విషయమ పెన్ పవర్ పత్రిక వెలుగులోకి తెచ్చింది. ఆ హాస్టల్ తిరిగి పునరుద్ధరణ కు తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే అశోకరెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు . ఈవిద్యా సంవత్సరం నుండే పునఃప్రారంభం చేయాలని ఆదేశించారు .ప్రస్తుతం ఉన్న బిసి బాలికల వసతి గృహంలో ప్రారంభించి ఆతరువాత భవనం చూసుకోవాలని తెలిపారు దీంతో సంబంధిత అధికారులు హాస్టల్ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గత కొంత కాలంగా హాస్టల్ మూత పడి ఉండటంతో విద్యార్థినిలకు వారి తల్లిదండ్రులకు తెలిసేవిధంగా ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.



# గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి కాసు ఆది లక్ష్మి

### గ్రంథాలయ నిర్వహణ భేష్ గా ఉంది
### విద్యార్థిని విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరం షెహభాష్
### ప్రసన్న కుమారి కి అభినందనలు

**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

గిద్దలూరు లోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం నాడు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి తనిఖీ చేశారు





గ్రంథాలయంలో ఉన్న పలు దస్త్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువ శాతం ధరవాతూ సభ్యులు చేర్చి విద్యార్థిని విద్యార్థులతో చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలన్నారు సమయపాలన పాటించి గ్రంథాలయంలో పాఠకులకు ఏమేమి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి ఎంతమంది పాఠకూలు వస్తున్నారు అన్న వాటిపై వివరాలు సేకరించారు. ఈ సందర్బగా గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సందర్శించి విద్యార్థిని విద్యార్థులు వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుని గత నెల 28వ నుండి జూన్ 6 వరకు వేసవి శిక్షణ శిబిరం జరగనుందిని వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు అంతర్జాలంపై ఆధారపడుతున్న నేపథ్యంలో



పుస్తకాలు చదవడంపై ఆసక్తి కలిగించడం యోగ తరగతులు జాతీయ నాయకుల చరిత్రలు చదివించడంతోపాటు వారి త్యాగాల గురించి విపులంగా వివరించడం ఇంగ్లీష్ గ్రామర్ స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ క్యారమ్స్ చదరంగంవంటి వాటిల్లో మంచి శిక్షణ ఇస్తున్నారన్నారు ప్రతిరోజు 35 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారనిపేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక గ్రంథ పాలకురాలు ప్రసన్నకుమారి ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమీటి అధ్యక్షులుబీరం రామిరెడ్డి పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహానాడు నిర్వహణ సమావేశంలో మంత్రి డోలా..

### మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 14**

మహానాడు నిర్వహణ ఏర్పాట్లపై టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఏపీ మారిటైం బోర్డు రాష్ట్ర ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## లారీని మోటార్ బైక్ ఢీ యువకుడు మృతి



**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

గిద్దలూరు మండలం దంతరపల్లి గ్రామ సమీపంలో లారీ బైక్ ఢీ కొట్టినసంఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈసంఘటన లో బైక్ పై ప్రయాణిస్తున్న పుల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గంగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## సూర నారయణమ్మను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

గిద్దలూరు పట్టణంలో డి.జి.ఆర్ హాస్పిటల్ లో సీనియర్ వైకాపా నాయకులు సూర పాండురంగారెడ్డి(ఓబుల్ రెడ్డి పల్లె) సతీమణి నారాయణమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు డి.జి.ఆర్ హాస్పిటల్కు వెళ్లి పరామర్శించారు ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యశాల డాక్టర్ల ను కోరారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, మే 14**

పేద ప్రజలకు సీఎం సహాయనిది ఒక వరం లాంటిది అని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లింగసముద్రం మండలం మాలకొండరాయుని పాలెం గ్రామానికి చెందిన చేబ్రోలు జ్యోతి అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. బుధవారం ఉదయం సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 65,939 రూపాయల చెక్కును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పేద ప్రజల ఆరోగ్య విషయంలో ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చిన్నారికి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం

కంభం మండలం లింగాపురం గ్రామానికి చెందిన అశ్విత కు లివర్ ట్రాన్స్ ప్లాంట్ అవసరమని డాక్టర్లు సూచన.

పేద కుటుంబానికి చెందిన అశ్విత కుటుంబానికి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు సహాయం.

దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబుకు ధన్యవాదాలు తెలిపిన బాధ్యత కుటుంబం.



**కొమరోలు పెన్ పవర్ మే 14**

లివర్ వ్యాధితో బాధపడుతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అశ్విత కుటుంబానికి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు తమ దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యుల సహకారంతో పదివేల రూపాయల సహాయాన్ని అందించి మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. మానవసేవయే మాధవసేవ అనే మదర్ తెరిసా సూక్తితో ముక్కు శరత్ బాబు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ స్థాపించి గత ఐదు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఇటీవల కంభం మండలం లింగాపురం గ్రామానికి చెందిన కర్రే నాగ శేషు కుమార్తె అశ్విత లివర్ వ్యాధితో బాధపడుతూ మృత్యువుతో పోరాడుతున్నది. ఆమెను హైదరాబాదులోని నానాక్రమ్ కూడా స్టార్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. అయితే అశ్వితకు లివర్ ట్రాన్స్ ప్లాంట్ తప్పనిసరి అని అక్కడ డాక్టర్లు నాగశేషుకు తెలిపారు. అందుకు చాలా డబ్బు అవసరమని తెలియడంతో నాగ శేషు ఆవేదనకు ,ఆందోళనకు గురవుతున్నాడు .సమాచారం అందుకున్న దివ్య



హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు తన సభ్యుల సహకారంతో పదివేల రూపాయలు సమకూర్చి హైదరాబాదులోని ఆసుపత్రికి వెళ్లి అస్వితను పరామర్శించి ,అశ్విత తండ్రి నాగ శేషు కు పదివేల రూపాయలను అందజేశారు. దీనితో నాగ శేషు, అతని కుటుంబ సభ్యులు దివ్య హెల్పింగ్ హాండ్స్ అర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబుకు, ఆర్గనైజేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబు తో పాటు సభ్యులు కే సిద్దయ్య ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న సిఎస్‌పురం ఏపీటీఎఫ్ నాయకులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 14**

జి ఓ నెంబర్ 19 ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన 9 రకాల పాఠశాలల వ్యవస్థని ఉపసంహరించుకోవాలని, అన్ని ప్రాథమిక పాఠశాల ల్లో 1 నుండి 5 తరగతులు ఉండే విధంగా మోడల్ ప్రాథమిక పాఠశాలలు లేదా బేసిక్ ప్రైమరీ స్కూల్స్ మాత్రమే ఉండాలని, 1 నుండి 5 తరగతులు హై స్కూల్ కు అనుసంధానం చేసే విధానం విరమించుకోవాలనే తదితర డిమాండ్ ల సాధన కోసం ఈ రోజు విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగిన ఏపీటీఎఫ్ రాష్ట్ర స్థాయి ధర్నా కార్యక్రమం లో సి యస్ పురం ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసినట్లు ఏపీటీఎఫ్ సి ఎస్ పురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి జె ఎస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు . ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ అరత కలిగిన అన్ని యూపీ స్కూల్స్ కొనసాగించాలని,ఉన్నత పాఠశాలలో 45 మంది దాటినచోట రెండవ సెక్షన్, ఆపై ప్రతి 35 మందికి అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయాలని , ప్రతి ప్రాథమిక పాఠశాల కు 2 ఎస్ జి టి పోస్టులు మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న 3 డిఏ లు విడుదల చేయాలని, 12 వ పి ఆర్ సి ప్రకటన విడుదల చేయాలని, 30% మధ్యంతర భృతి చెల్లించాలని, 11 వ పి ఆర్ సి ఆర్థిక బకాయిలు విడుదల చేయాలనీ, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని, తెలుగు మీడియం కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నా కార్యక్రమం లో సి యస్ పురం నాయకులు పి మాలకొండయ్య , బి చిన్న నారాయణ, చాంద్ బాషా, జి శ్రీహరి, సయ్యద్ ఖాజా రహంతుల్లా తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## పారిశుధ్యపు సమస్యల్ని వెంటనే పరిష్కరిస్తా!

### మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, మే 14**

నగర పంచాయతీ పరిధిలోని ఎటువంటి పారిశుద్ధ్యపు సమస్యలున్న, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని పొదిలి మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి చెప్పారు బుధవారం నాడు బుధవారం నాడు ఆయన పట్టణంలోని తూర్పు పాలెం ఏరియా లో పర్యటించి, అక్కడ పారిశుద్ధ్యన్ని పరిశీలించారు అలాగే మంచినీటి సరఫరా విషయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మువ్వల పార్థసారధి, తెలుగుదేశం నాయకులు ముల్లా జిలాని తదితరులు కమిషనర్ తో మాట్లాడి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు పారిశుద్ధ్యపు, త్రాగునీటి సరఫరా తదితర సమస్యలను తన దృష్టికి తీసుకునే రావాలని కమిషనర్ నారాయణరెడ్డి బిజెపి నాయకులు పార్థసారథి, దేశం నాయకులు జిలాని తదితరులకు చెప్పారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవకార్యక్రమాలలో అందరు పాల్గొనాలి



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ మే 14**

సమాజంలో నిస్సయా పరిస్థితిలో ఉన్న అబాగ్యులను, అన్నార్తులను, మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, తమవంతుగా సహాయం చేయాలని యస్ ఆర్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కంచి బాలసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం మండలంలోని చిన్నబోయలపల్లి గ్రామంలో పేదరికంలో ఉండి అనారోగ్యంతో బాధ పడుతున్న పెండ్యాల సుబ్బమ్మకు చేయూత అందించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు అనేక మంది పాశ్యాత ఫ్యాషన్లతో, దుబారా ఖర్చులు చేయడం చూస్తున్నామని వాటిని తిరస్కరించి నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ పాత్రికేయులు చేకూరి చంద్రశేఖర్, మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుస్సేన్, డాక్టర్ మన్నే యూత్ నాయకులు వేగినాటి ఆత్మ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# నల్లగుంట్ల ఎస్సీ కాలనీలో గ్రామ కంఠం స్థల ఆక్రమణలను తొలగింపు

### అక్రమంగా ఆక్రమించుకున్న పేడ దిబ్బలు దొడ్డివాములు కంకర మండెలు తొలగింపు

### గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి ఆదేశాలతో సత్వర చర్యలు -కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య వెల్లడి.





**కొమరోలు పెన్ పవర్ మే 14**

కొమరోలు మండలం నల్లగుంట్లలోని ఎస్సీ పాలెం లో గ్రామ కంఠస్థలంలో కొందరు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న పేడ దిబ్బలు ,గడ్డివాములు ,కంకర మండెలు తదితర వాటిని బుధవారం జెసిబి సహాయంతో తొలగించామని కొమరోలు డిప్యూటీ ఎంపీడీవో డి బ్రహ్మయ్య తెలిపారు. నల్లగుంట్ల ఎస్సీ పాలెం లోని గ్రామ కంఠస్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని పేడ దిబ్బలు, గడ్డీవాములు, కంకర మండెలను ఏర్పాటు చేసుకోవటంతో పాటు మరికొందరు అక్రమంగా శాశ్వత పక్కా గృహాలను సైతం నిర్మించుకున్నట్లుగా తమకు ఫిర్యాదు అందిందని, వాటిని తొలగించాలని కోరుతూ ఇటీవల కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొంటూ ఆదేశించారని ఆయన చెప్పారు. ఆ మేరకు బుధవారం నల్లగుంట్ల ఎస్సి పాలెంనకు వెళ్లి గ్రామ కంఠ స్థలంలో అక్రమంగా ఆక్రమించుకున్న వారి గడ్డివాములు, పేడ దిబ్బలు, కంకర మండెలు తదితర వాటిని జెసిబి సహాయంతో తొలగించామని చెప్పారు. అంతేగాక గ్రామ కంఠస్థలాన్ని ఇతరులు అక్రమంగా ఆక్రమించుకోవడానికి వీలు లేకుండా స్థలం చుట్టూ ఇనుపకంచ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన చెప్పారు. కాగా గ్రామ కంఠస్థరంలో కొందరు శాశ్వతంగా పక్కా గృహాలు నిర్మించుకొని ఉన్నారని అలాంటి వారికి నోటీసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకొనుటకు కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మయ్య తో పాటు నల్లగుంట్ల సర్పంచ్ గుడిపాటి ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి ఖాజా మొహమ్మద్, వీఆర్వో రంగనాథ్ తదితరులు పాల్గొని గ్రామ కంఠస్థల ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## అన్నవరం సత్యదేవుని, వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సర్పంచ్ ఖాదర్ బీ బుజ్జి





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 14**

కాకినాడ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం సత్యదేవుని సన్నిధిలో మరియు ఏలూరు జిల్లా ద్వారక తిరుమల దివ్య పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి స్వామి వార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం వేద పండితులు స్వామి వారి పట్టు వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## డిజేఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు విరాళం

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 14**

ఒంగోలు నగరంలో డిజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలకు తన వంతు సహాయార్థం గా రూ 10,116/- ను ట్రస్ట్ చైర్మన్ దామచర్ల నాగసత్యలత కు నగరంలోని 37వ డివిజన్ 86 వ బూత్ ఇంచార్జ్ పోటు లక్ష్మీ పద్మావతి అందజేశారు.



# గోపానిపల్లిలో నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు

### నీటి సమస్య తో అల్లాడుతున్న గోపాలపల్లి వాసులు.

### గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు -గోపానిపంల్లి గ్రామాన్ని సందర్శించి నీటి సమస్య పరిష్కారానికి ప్రజలకు హామీ ఇచ్చిన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య.



**కొమరోలు పెన్ పవర్ మే 14**

కొమరోలు గ్రామపంచాయతీలోని గోపానిపల్లి గ్రామంలో ఏర్పడిన నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య తెలిపారు. ఆ గ్రామంలోని వీధులకు నీరు సరఫరా చేసేందుకు కొమరోలుకు తూర్పు వైపున ఉన్న పడిదప్ప చెరువు లో బోరువేసి మోటార్ బిగించారు. అక్కడి నుంచి కొమరోలు వీధుల మీదుగా గోపానిపల్లి వరకు పైప్ లైన్ ఏర్పాటు చేసి నీరు సరఫరా చేస్తున్నారు. అయితే వేసవికాలంలో భూగర్భ జలాల మట్టం తగ్గిపోవడంతో బోరుకు సమృద్ధిగా నీరు అందటం లేదు. దీనితో గోపాని పల్లి లోని ఎస్సీ కాలనీతో పాటు పలు వీధులకు నీరు సరఫరా సక్రమంగా సరఫరా కావడం లేదని ఆ గ్రామస్తులు తెలిపారు. దీనితో తాము నీటి ఎద్దటితో ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొంటూ కొమరోలు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్యకు, పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు .ఆ మేరకు బుధవారం కార్యదర్శులు గోపానిపల్లె గ్రామాన్ని సందర్శించి నీటి సమస్యపై గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. తమకు సక్రమంగా నీరు అందడం లేదని, దీంతో తాము ఇబ్బందులు గురవుతున్నట్లు వారు వివరించారు. అందుకు స్పందించిన పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ వారం రోజుల్లోపు నీటి సరఫరా సమృద్ధిగా జరిగే విధంగా శాశ్వత చర్యలు తీసుకుంటామని ,అప్పటివరకు వారంలో మూడు రోజులపాటు అధికంగా నీరు సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

## మిరియం గురవయ్యను పరామర్శించిన దారపనేని బ్రదర్స్

**పామూరు, పెన్ పవర్, మే14.**

మండలం0లోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పోతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మిరియం గురవయ్య ఇటీవల గుండెపోటు వ్యాధితో బాధపడుతూ ఒంగోలు కిమ్స్ కార్పొరేట్ హాస్పటల్లో మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగివచ్చారు. బుధవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ , తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు మిరియం గురవయ్యను పరామర్శించి సోదరుడు మిరియం సుబ్బరాయుడు ను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దారపనేని గురవయ్యతో ఆరోగ్యం పై అశ్రద్ధ విడనాడి ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలన్నారు. నాగినేని రమేష్ బాబు, చెనికల చిన మాల కొండయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, కొండయ్య (కరణం ) మానం మల్లికార్జునరావు, ధనియాల తిరుపతయ్య మిరియం గురవయ్యను పరామర్శించిన వారిలో ఉన్నారు.



# రాచర్ల రైల్వే గేటుకు తరచు రిపేర్లు

### ఇబ్బందుల్లో ప్రజలు

### గంటల తరబడి ట్రాఫిక్ జామ్

### అంబులెన్స్‌లు సైతం ట్రాఫిక్ లోనే



**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

గిద్దలూరు పట్టణంలో ని రాచర్ల రైల్వే గేటు తరచూ మరమ్మతులకు గురౌతుండటంతో గేటుకు ఆవాలివైపు ప్రజలు, రాచర్ల మార్గం లో ప్రయాణించే వాహన చోదకులు , వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. గంటల తరబడి వేచివుండాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. దీంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ అంతరాయం ఆమార్గానికే కాకుండా గిద్దలూరు-అమరావతి రోడ్డులో కూడాఏర్పడు తోంది . అనారోగ్యం తో అంబులెన్స్ లో వెళ్లే వారుకుడా ట్రాఫిక్ లో చిక్కుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు . గిద్దలూరు-గుంటూరు మార్గంలో డబ్లింగ్ పనులు పూర్తి అయిన తరువాత ఈ రైల్వే గేటును నూతనంగా ఏర్పాటు చేశాడు. అత్యంత సాంకేతిక పరిజ్ఞానం తో ఏర్పాటుచేసిన ఈ రాచర్ల గేట్ తరచూ రిపేరులకు రావటం , గేట్ విరిగి పోవటం జరుగుతూనే ఉన్నాయి. ఫలితంగా ప్రజలు, ప్రయాణికులు, ద్విచక్ర వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం కూడా ఇదేదుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా రైల్వేశాఖ అధికారులు తరచూ మరమ త్తుల కు గురికాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నేరాల నియంత్రణకు నిఘా కన్ను

### - ప్రచార కరపత్రం ఆవిష్కరించిన సిఐ చావా హాజరత్తయ్య



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 14**

నిత్యం జరుగుచున్న నేరాల నియంత్రణ ను అరికట్టేందుకు, నేరస్తులను గుర్తించేందుకు నివాస ప్రాంతాలు, వాణిజ్య వ్యాపార కేంద్రాల వద్ద తప్పనిసరిగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సింగరాయకొండ సి.ఐ చావా హాజరత్తయ్య పేర్కొన్నారు. బుధవారం సింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో ఎస్సై, పోలీస్ సిబ్బంది తో కలిసి ప్రచార కరపత్రాలు, స్టిక్కర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరాయకొండ సర్కిల్ పరిధిలో ప్రత్యేకంగా సింగరాయకొండ లో గత కొంత కాలంగా నేరాలు, గృహ దొంగతనాలు,పిల్లల అపహరణాలు చోటు చేసుకున్నాయని అలాంటి నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల సహకారం అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలు తమ బాధ్యతగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకుని పోలీస్ వారికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సింగరాయకొండ లో ప్రయివేటు విద్యా సంస్థ చైతన్య టెక్నో వంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి సమాచారం ప్రజలకు చేరే విధంగా తోడ్పాటు ఇవ్వాలని ప్రయివేటు విద్యా సంస్థలను కోరారు. ఈ కార్యక్రమం లో సింగరాయకొండ ఎస్సై బి. మహేంద్ర, ఏ.ఎస్సై మహబూబ్ బేగ్, పోలీస్ సిబ్బంది, సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంపరాజు, దొంతా వారి వివాహా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ



**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

గిద్దలూరు మండలం, ముండ్లపాడు లో దొంతా రంగయ్య కుమారుడు చి. రాజశేఖర్, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దొంతా రంగయ్య కుమార్తె లక్ష్మి కృష్ణవేణి లకు జరిగిన వివాహా కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పట్ల కనికరం చూపించండి సారూ!

### జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వికలాంగుల సంఘం నాయకుని విన్నపం



**పొదిలి, పెన్ పవర్, మే 14**

సమాజంలోని వికలాంగుల పట్ల అధికారులు కనికరం చూపించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముళ్ళ మదర్ వలి కోరారు బుధవారం నాడు జిల్లా కేంద్రమైన ఒంగోలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు జిల్లాలోని పలు వైద్యశాలల్లో సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ లకు వెళ్లే దివ్యాంగుల పట్ల అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపిస్తున్నారని ఆయన చెప్పారు వారి నిర్లక్ష్యం కారణంగా దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆయన జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ ల పట్ల ప్రభుత్వ వైద్యశాలల అధికారులు నిర్లక్ష్య వైఖరి చూపించడం జరుగుతుందన్నారు నడవలేని శారీరక దివ్యాంగులు వైకల్య నిర్ధారణ పరీక్షలకు వచ్చినప్పుడు, వారికి వీల్ చైర్లు కూడా అందుబాటులో ఉంచడం లేదన్నారు అలాగే దివ్యాంగులు కూర్చునేందుకు కనీసం కుర్చీలు కూడ ఏర్పాటు చేయడం లేదని, మరికొన్ని ఆసుపత్రులలో మంచినీటి వసతులు కూడా కల్పించగా పోవడంతో వెరిఫికేషన్ కోసం వెళ్లే దివ్యాంగు లు ఇబ్బందులు పడాల్సి వస్తోందని దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు మధార్ వలి జిల్లా జాయింట్ కలెక్టర్కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు దివ్యాంగుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, వారికి సదరం రి వెరిఫికేషన్ విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు




**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

రాచర్ల మండలం యడవల్లి అడ్డరోడ్ సమీపంలో అమరావతి – అనంతపురం జాతీయ రహదారి పై ఐటిఐ కాలేజీ దగ్గర ఆగి ఉన్న కార్ ను బైకు డీ కొన్న సంఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది . దీంతో బైక్ పై ఉన్న వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే గిద్దలూరు మండలం బురుజుపల్లి గ్రామానికి చెందిన రసూల్ ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డుపై ఆగివున్న కారును వెనుక వైపు కొంది దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న రసూల్ కు బలమైన గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటా హుటీనా సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తి ని అంబులెన్సు సహాయం తో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పొదిలిలో షార్ట్ ఫిలిం రూపొందించిన యువ కళాకారులు




**పొదిలి, పెన్ పవర్, మే 14**

పొదిలిలో యువ కళాకారులు షార్ట్ ఫిలిం ను రూపొందించారు అలాగే బుధవారం నాడు వారు రూపొందించిన షార్ట్ ఫిలిం ను విడుదల చేశారు సమాజానికి సందేశం ఇచ్చే విధంగా తాము షార్ట్ ఫిలిం ను రూపొందించడం జరిగిందని పొదిలి పట్టణానికి చెందిన షేక్ ఆసిఫ్ చెప్పారు అలాగే తాము చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు మద్దతు ఇవ్వడం ద్వారా మరింతగా ప్రోత్సహించాలని ఆసిఫ్ కోరారు ఈ కార్యక్రమంలో ఆసిఫ్ తోపాటు షార్ట్ ఫిలిం సంగీత దర్శకులు కిన్ని, యువ కళాకారుడు హర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

గిద్దలూరు వైసీపీ నాయకులు పిడతల రాంభూపాల్ రెడ్డి తనయుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.గిద్దలూరు నియోజకవర్గం రాజకీయ పరిస్థితులను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ సీఎం పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి కు సూచించారు.

## రియాజ్‌ను కలసిన జిందా బాషా



**పొదిలి, పెన్ పవర్, మే 14**

రాష్ట్ర లైవ్ స్టాక్ ఏజెన్సీ చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ను మైనారిటీ యువ నాయకులు కలిశారు బుధవారం నాడు ఒంగోలులోని రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలసిన జిందా బాషా పూల బొకే అందజేసి తన శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే భవిష్యత్తులో రియాజ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిందా బాషా ఆకాంక్షించారు.

# కష్టపడిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా

### - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు - తెదేపా కొత్త పట్నం మండల పార్టీ అధ్యక్షులు గా ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు గా పిన్ని దేవప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 14**

తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటూ కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త భవిష్యత్తుకు తాను అండగా ఉంటానని ఒంగోలు శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. బుధవారం కొత్త పట్న మండలంలో దామచర్ల జనార్ధన రావు పర్యటించారు. కొత్త పట్నం మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం నల్లూరి గార్డెన్స్ లో జరిగిన కొత్తపట్నం మండలం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్దన్ రావు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన పార్టీలో అందరూ బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. పార్టీకి పనిచేయని వారిని పదవులకు దూరంగా పెడతామని హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే తగిన గుర్తింపుని ఇస్తామన్నారు. టిడిపిలో గ్రూపు రాజకీయాలకు తావు లేదని మనమంతా టిడిపి కుటుంబ సభ్యులమేనని పేర్కొన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న విభేదాలు ఉంటే కుటుంబ సభ్యుల్లా



కలిసికట్టుగా కూర్చొని సమస్యను పరిష్కరించుకుందామని తెలిపారు. గత ఎన్నికల్లో టిడిపికి వచ్చిన మెజార్టీ పై పంచాయతీల వారీగా పోలింగ్ బూత్ లో వచ్చిన ఓట్ల సంఖ్యను కార్యకర్తల దృష్టికి తీసుకొచ్చారు. గత టిడిపి ప్రభుత్వ కాలంలో చేసిన అభివృద్ధి పనులను నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. తెలుగుదేశం పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అల్లూరు గ్రామం లో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్న మిట్నసల ప్రసన్న కుమార్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి నష్టం కలిగించే వారు ఎంతటి వారైనా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో పార్టీకి పనిచేసిన వారికే పదవల్లో గుర్తింపును ఇస్తామని తెలిపారు. పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో 15 పంచాయతీలకు నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగినది. మండల పార్టీ అధ్యక్షులు గా ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు గా పిన్ని దేవప్రసాద్ , 13 అనుబంధ సంఘాల అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, గేనం సుబ్బారావు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కమ్మవారి సేవా సంఘం మహిళా ప్రతినిధుల సదస్సు

### - సేవే లక్ష్యంగా పనిచేయాలని మండవ మురళీకృష్ణపిలుపు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 14**

ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం మహిళా ప్రతినిధుల ఆత్మీయ సమావేశాన్ని ఒంగోలు నగరంలో నిర్వహించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రం లో జరిగిన ఈ కార్యక్రమంలో కమ్మవారి సంఘ ప్రతినిధులతో పాటు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమానికి కమ్మవారి సేవాసంఘం జిల్లా సలహాదారులు మండవ సుబ్బారావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కమ్మవారి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కమ్మ సంఘ సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ గత ఐదు ఏళ్ళుగా కమ్మ కుటుంబీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు.ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు అరెస్టు చేసిన తరుణంలో తామంతా రోడ్డు ఎక్కే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇబ్బంది వచ్చినప్పుడు కాకుండా మొదటి నుంచే సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కమ్మ కులానికి కాకుండా ఇతర కులానికి సేవ చేసినప్పుడు మన ఐక్యత ఇతరులకు తెలుస్తుందని తెలిపారు.ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం రాష్ట్రానికే ఆదర్శం కావాలనీ సూచించారు.రాజకీయాల్లో విబేధాలు ఉండొచ్చు కానీ కమ్మవారి సేవా సంఘం లో చేసేది మాత్రం కేవలం సమాజ సేవే అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షురాలు టి.అరుణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేస్తూ మన కులాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కమ్మవారి సేవా సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు వి.వి.సుజాత మాట్లాడుతూ తాను ఒక స్వచంద సంస్థ నందు పని చేసే క్రమంలో వేలకొద్దీ గ్రామాలు పర్యటన చేసే తరుణంలో అక్కడ ఉండే కొంతమంది కమ్మ సామాజిక వర్గ మహిళలు ఎదుర్కున్న ఇబ్బందులు తెలుసుకున్నప్పుడు మనసు చలించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.సరైన సమయంలో ప్రజలు సరైన తీర్పు ఇవ్వడంతో ఊపిరి పీల్చుకోవడం జరిగిందని అన్నారు. కమ్మవారి సంఘంలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలనేది తమ సంఘ లక్ష్యం అని అందుచేతనే రెండు తెలుగు రాష్ట్రాలలో లేని కమ్మ మహిళా సంఘాన్ని ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. రానున్న రోజుల్లో కమ్మవారి సేవా సంఘం ద్వారా మరెన్నో సేవా సహాయ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమ్మవారి సేవా సంఘం ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి,జిల్లా కార్యదర్శి అలా హనుమంతరావు,1కె క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర రావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటూరి రాజేష్ జన్మదిన వేడుకలు





**కందుకూరు పెన్ పవర్, మే 14:**

హైదరాబాదు లో ని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆఫీసులో రాజేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఇంటూరి రాజేష్ కి అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తానికొండ ఆంజనేయులు, ఇంటూరి సింహాద్రి, తోకల వీరేష్, మంచాల వెంకట్రావు, పొడపాటి గౌతమ్ తదితరులు ఉన్నారు.

## అన్నూ కౌషిక్ నరసింహకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే




**కందుకూరు పెన్ పవర్,మే 14**

పట్టణానికి చెందిన వడ్లమూడి చెంచునారాయణ మనవడు అన్నూ కౌషిక్ నరసింహ ఇటీవల జరిగిన యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్షలో అఖిల భారత స్థాయిలో 225వ ర్యాంక్ సాధించిన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం వడ్లమూడి చెంచునారాయణ నివాసానికి వెళ్లి అన్నూ కౌషిక్ నరసింహకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా కౌషిక్ నరసింహను ఎమ్మెల్యే శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ను కౌశిక్ నరసింహ ఇంతటి గొప్ప విజయానికి కారణమైన తల్లితండ్రులకు కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రఫీ వడ్డెళ్ళ రవిచంద్ర, గుర్రం అల్లూరయ్య, చీదెళ్ల వేణు, చక్క వెంకట కేశవరావు,వలేటి వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, గుమ్మ శివ, కోట కిషోర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# నేడు అమ్మనబ్రోలుకు మంత్రి లోకేష్

## - భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 14**

రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన టిడిపి మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరిని హత్య చేసిన ఘటనలో వారి కుటుంబాన్ని పరామర్శించడానికి గురువారం రానున్న నేపథ్యంలో ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు తెలియచేశారు. నాగులుప్పలపాడు మండలం, చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక హెలిప్యాడ్ ప్రదేశం, కాన్వాయ్ రూట్, చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి అమ్మనబ్రోలు వరకు ఉన్న రూట్ ను క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా, రూట్ అండ్ రూఫ్ - టాప్ ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇనస్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, ఆర్ఐ రమణారెడ్డి, యన్ జి పాడు ఎస్సై శ్రీకాంత్, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యేలు ఇంటూరి, ప్రశాంత్ రెడ్డి




**ఉలవపాడు పెన్ పవర్, మే 14**

మండలంలోని ఉలవపాడు పంచాయతి లోని ప్రముఖ దేవాలయం శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హాజరై స్వామివారి కళ్యాణం కార్యక్రమాన్ని తిలకించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇంటూరి నాగేశ్వరరావు కి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి ఆలయ అధికారులు వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి నగరోత్సవం

### ఆకట్టుకున్న మహిళల కోలాటం



**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

గిద్దలూరు పట్టణంలో కొండపై వెలసిన శ్రీలక్ష్మి నరసింహస్వామి తిరునాళ్ళు మంగళవారం రాత్రి స్వామి నగరోత్సవం తో వైభవంగా ముగిశాయి. ఈసందర్బంగా నిర్వహించిన అగ్నిసేవ భక్తుల ను ఆకట్టుకుంది. స్వామి ఇరువురు దేవేరులతో కలిసి పట్టణ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామికి వార్లు పోసి , కాయాకర్పూరం సమర్పించి మ్రొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్బంగా మహిళల కోలాటం ఆకట్టుకున్నాయి. ఈ నెల 11న ప్రారంభమైన తిరునాళ్ళు లో మొదటి రోజు స్వామి కళ్యాణం కమణీయంగా నిర్వహించారు. 12న లక్ష్మీ నరసింహునికి గరదోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళ వారం లక్ష్మి నరసింహస్వామి నగరోత్సవం తో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద గదిలో గల రాగి తీగ అపహరణకు దొంగల విఫలయత్నం

### దద్దవాడ లోని బిఎస్ఎన్ఎల్ గోడౌన్ వద్ద ఘటన.

### గ్రామస్తుల అప్రమత్తంతో పరారైన దొంగలు.

**కొమరోలు పెన్ పవర్ మే 14**

కొమరోలు మండలం దద్దవాడలోని బిఎస్ఎన్ఎల్ టవర్ వద్దగల గదిలో భద్రపరిచిన రాగి తీయను మంగళవారం రాత్రి గుర్తులు లేని దొంగలు అపహరించేందుకు విఫల యత్నం చేశారు. దద్దవాడలోని బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద గల గదిలో సిబ్బంది రాగి తీగను భద్రపరిచారు .అయితే మంగళవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు గది తలుపు తీసి లోపల ఉన్న రాగి తీయను అపరించుకొని వెళ్లేందుకు ప్రయత్నించారు. గదిలో నుంచి వచ్చిన శబ్దాలను గమనించిన గ్రామస్తులు అప్రమత్తమై కేకలు వేయడంతో దొంగలు రాగి తీగను వదిలి పరారైనట్లుగా గ్రామస్తులు తెలిపారు. బిఎస్ఎన్ఎల్ టవర్కు సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం వల్లనే దొంగలు రాగి తీగ ఆపరణకు ప్రయత్నించారని దద్దవాడ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



# ఏ.కే.యూలో ప్రశంసా పత్రాలు అందజేసిన వైస్ ఛాన్సలర్

### - అభినందనలు తెలిపిన వి.సి, రిజిస్ట్రార్



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మే 14**

ప్రపంచ శాంతి కోసం ఏర్పడిన పలు సంస్థలలో ఒకటైన దక్షిణ కొరియా దేశంలోని సియోల్ కేంద్రంగా పని చేస్తున్న హీవెన్లి కల్చర్ వరల్డ్ పీస్ రీస్టోరేషన్ ఆఫ్ లైట్ సంస్థతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ మార్చి, 2025 లో వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరులు హెచ్. డబ్లు.పి.ఎల్ సంస్థ లోని ప్రపంచ శాంతి విభాగం ప్రతినిధులతో ఎం.ఓ.యూ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తన 16వ పీస్ ఎడ్యుకేటర్ ట్రైనింగ్ కార్యక్రమంలో ప్రపంచం లోని 10దేశాల నుంచి విద్యా వేత్తలు పాల్గొనగా, భారతదేశం తరుపున ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నుంచి ఇద్దరు విద్యా వేత్తలు పాల్గొనే సువర్ణావకాశం లభించింది. ఇందులో భాగంగా మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ శాంతి స్థాపనలో భాగంగా సదరు సంస్థ రూపొందించిన సిలబస్ ద్వారా చుట్టుపక్కలా ఉన్న విద్యా సంస్థలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ అధ్యాపకులు కృషి చేయడం జరుగుతుంది. ఇటీవల కాలంలో పలు దేశాల్లో ఈ సంస్థ ప్రపంచ శాంతి కోసం ఎంతగానో కృషి చేయడం జరిగింది. ఈ సంస్థ నిర్వహించిన ఆన్లైన్ కార్యక్రమాలలో పాల్గొన్న ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి యూనివర్శిటీకి చెందిన ఇద్దరు ఆచార్యులకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి బుధవారం ఉదయం తన మంచి ఛాంబర్ నందు ప్రశంసా పత్రాలను లాంఛనంగా అందజేశారు. హెచ్.డబ్ల్యూ.పి.ఎల్ పీస్ ఎడ్యుకేటర్ శిక్షణను ఈ సంస్థ ఆన్లైన్ ద్వారా జూమ్ విధానంలో విజయవంతంగా నిర్వహించగా నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నుంచి ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుత్తి రాజ మోహన్ రావు, ఎం.ఎడ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏ. అమృతవల్లి దేవి తదితరులు దాదాపు నెల రోజుల పాటు జూమ్ విధానంలో హాజరై శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఇందుకు సంబంధించిన ప్రశంసా పత్రాలను హెచ్.డబ్ల్యు. పి.ఎల్ చీఫ్ బ్రాంచి మేనేజర్ జో హన్ కిం, జనరల్ డైరెక్టర్ యూయ్ హియాన్ చోయ్ తదితరులు మే 7వ తేదీన జారీ చేశారు. సదరు ప్రశంసా పత్రాలను ఇద్దరు ఆచార్యులు ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి చేతుల మీదుగా అందు కోవడం జరిగింది. ప్రశంసా పత్రాలను అందుకున్న ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమృతవల్లి దేవిని వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సి.డి.సి.డీన్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర లతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది హృదయ పూర్వకంగా అభినందించారు.

# ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు

### ఐపియస్ ఉదయ్ కృష్ణారెడ్డి




**కందుకూరు పెన్ పవర్, మే 14**

విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చునని ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి అన్నారు. వరల్డ్ విజన్ ఇండియా కందుకూరు వారి ఆధ్వర్యంలో చిన్న పిల్లలకి అవగాహన కొరకు సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెన్త్ క్లాస్ ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థుల, వారియొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి పిల్లలు లక్ష్యాలు పెట్టుకొని లక్ష్యాల వైపు పైయాణించి క్రమబద్ధంగా, క్రమశిక్షణ కలిగి చదువుకుంటే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చు అని అన్నారు. కష్టపడి చదివితే స్టూడెంట్స్ కి అసాధ్యం కానిది ఏది లేదని గొప్ప విజయాలు మీ సొంత అవుతాయని వాటికోసం ప్రయత్నం చేయాలని సూచనలు ఇచ్చారు .టెన్త్ క్లాసు ఇంటర్మీడియట్ పూర్తి అయిన పిల్లలు ఆరు లేదా ఏడు సంవత్సరాలు కష్టపడే చదవడం వల్ల జీవితంలో చాలా తొందరగా సెటిల్ అవచ్చని, అదేవిధంగా పేరెంట్స్ కూడా పిల్లల్ని ప్రోత్సహించాలని పిల్లల్లో ఉన్న టాలెంట్ స్కిల్స్ ని గుర్తించాలని తెలియజెశారు. అందరూ ఐపీఎస్, ఐఏఎస్ లు కాకపోయినప్పటికీ వాళ్లకు ఉన్న స్కిల్స్ ని బట్టి జీవితంలో ముందుకు వెళ్తారని అందుకు తల్లిదండ్రులను ప్రోత్సాహకాలు అవసరం అని తెలియజేశారు. పిల్లలు మొబైల్స్, కి, టీవీ కి దూరంగా ఉండటం వల్ల చాలా సమయాన్ని సేవ్ చేసుకోవచ్చు అని ఆదే సమయాన్ని చదువు మీద లక్ష్యాలు మీద గురి పెట్టాలని ,నేను కూడా పేదరిక స్థాయి నుండి వచ్చానని చిన్నతనంలో ఉన్నప్పుడు వరల్డ్ విజన్ ఇండియా ఆర్థికంగా నాకు చాలా అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మా కుటుంబం బాధలోఉన్నపుడు నన్ను ప్రోత్సహించి మా కుటుంబానికి సహాయ చేసారని ఆయన చిన్ననాటి విషయాలను గుర్తుకు చేశారు. నేను కూడా గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని తర్వాత కష్టపడి కానిస్టేబుల్ అయ్యానని దాని తర్వాత మరల యుపిఎస్ సి లో రాంక్ సాధించి,ఐ పి యస్ సాధించడం జరిగిందని తెలిపారు. కాబట్టి పిల్లలందరూ కూడా మీ భవిష్యత్తు ,లక్ష్యం చదువు వైపు ముందుకు వెళ్లాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తర్వాత ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ లో మండలం లో అన్ని గవర్నమెంట్ స్కూల్స్ కంటే ఎక్కువ మర్క్ వచ్చిన అమ్మాయి ఎండ్లూరి అమూల్యని మాచవరం హైస్కూల్ , ఇంటర్మీడియట్ లో ఎక్కువ మార్కులు వచ్చిన అయేషా గుర్తించి ప్రోత్సహించి బహుమతి అందజేసారు. ఈ సమావేశంలో వరల్డ్ విజన్ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొని కృష్ణారెడ్డి ని అభినందించి సన్మానించి ధన్యవాదములు తెలిపారు.

# బుర్రాకు జన్మదిన శుభాకాంక్షలు

### వైకాపా యువ నాయకుడు అమ్మనబ్రోలు వెంగళరావు



**కందుకూరు పెన్ పవర్, మే 14**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మనసున్న మహారాజు, సాయం చేసే నిస్వార్థ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ కు వైయస్సార్సీపి యువ నాయకుడు అమ్మనబ్రోలు వెంగళరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ బుర్రా జన్మదినం మాకు పర్వదినం అని దేవుని ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిరంతరం పేదలకు సేవ చేస్తూ కలకాలం సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటారని రాబోయే ఎన్నికలలో కందుకూరు నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో బుర్రాను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# ఆదరణ కూడిక కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు పెన్ పవర్,మే 14**

మండలంలోని పందలపాడు గ్రామానికి చెందిన వర్ల రవికుమార్ ఆదరణ కూడిక బుధవారం జరగగా కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు హాజరై రవికుమార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గోచిపాతల మోషే, వర్ల దేవదాసు మాదిగ, రామచంద్రారెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.







On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

## ఎంపీడీవో. సిహెచ్ శ్రీదేవి



**కావలి రూరల్ పెన్ పవర్– మే 14**

కావలి పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం కావలి మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు ఆలూరి కొండమ్మ అధ్యక్షతన ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి తెలిపారు. కావున ప్రజా పాలకులు, పలు శాఖల అధికారులు వారి వారి శాఖల ప్రగతి నివేదికాలతో సమావేశంలో పాల్గొనవలసినదిగా ఆమె ఒక ప్రకటనలో తెలియజేశారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# చీరాల మున్సిపాలిటీ పీఠం తెదేపా కైవసం










**చీరాల, పెన్ పవర్ ,మే 14**

చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మరియు చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్, యువనాయకులు మద్దులూరి అమర్నాథ్ కృషి తో చీరాల మునిసిపల్ కౌన్సిలర్ మీద ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడం జరిగింది.. ముఖ్య అతిధిగా మరియు ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ హాజరు అయ్యి తమ మద్దతు తెలియజేశారు.మరో నాలుగు రోజుల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎంపిక ఉంటుందని అధికారులు తెలిపారు. దీంతో చీరాలలో టిడిపి కూటమి నేతలు కార్యకర్తలు టపాసులు పేల్చి, బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా దివ్యశ్రీకు సన్మానం



**వేటపాలెం,పెన్ పవర్ ,మే 14**

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో బాపట్ల జిల్లా మొదటి ర్యాంకు సాధించిన సజ్జ దివ్యశ్రీని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అభినందించారు. రూ.5000/– అందించి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యలో మంచిగా కృషి చేసి మంచి మార్కులు సాధించడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల అశోక్, బాలకృష్ణ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు ఒకరు మృతి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే14 :**

యడ్లపాడు: మండలంలో బుధవారం సాయంత్రం పిడుగు పడి ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు స్పృహ కోల్పోయి ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కారుచోల గ్రామానికి చెందిన 15 మంది మహిళలు మిర్చికోతలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో సాయంత్రం సుమారు 5 గంటలకు ఉరుములు, మెరుపులు రావడంతో పనులు నిలుపుదల చేసి ఇళ్లకు వెళ్లాలని పొలం నుండి రోడ్డుపై ఉన్న ఆటో వద్దకు బయలు దేరారు. కొందరు వడివడిగా ముందుకు వెళ్లగా వెనుక వస్తున్న వారికి సమీపాన పిడుగు పడిన భారీ శబ్ధం వినిపించింది. దీంతో ముగ్గురు మహిళలు కింద పడిపోయారు. రోడ్డుపైకి వచ్చిన మహిళలు వెనక వారు ఇంకా రాలేదని వెళ్లి చూడగా ముగ్గురు మహిళలు పొలంలో పడిపోవడం గమనించి కేకలు వేయగా, రైతులు పరుగున వచ్చి చూశారు. వారిలో షేక్ పర్వీన్(35) అనే మహిళ చెవుల నుండి రక్త కారి సంఘటనా స్థలిలోనే మృతి చెందగా, మరో ఇద్దరి స్పృహ కోల్పోయారు. వీరిని యడ్లపాడు ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిండంతో ప్రస్తుతం వారికి ఆరోగ్యంగానే ఉన్నారన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, వీఆర్వో కేఏచారి మృతిరాలు నివాసానికి వెళ్లి ప్రాధమిక సమాచారాన్ని సేకరించారు. మృతురాలి భర్త షేక్ సైదావలి భర్త దివ్యాంగుడు తాపీ పనులు చేస్తుండగా, వారికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.



# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పన : డియం శ్రీనివాసులు







**కావలి పెన్ పవర్ – మే 14**

కావలి ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. బస్టాండ్ పరిశుభ్రత కొరకు చెత్తబుట్టలను ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా శుభ్రం చేయిస్తున్నామని అన్నారు. తరచూ జరుగుతున్న సెల్ ఫోన్, జేబు దొంగతనాలను నివారించడానికి, సీసీ కెమెరాను ఏర్పాటు చేశామని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని రెడ్ క్రాస్ వారి సహకారంతో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు, వేసవి కారణంగా వడదెబ్బ నివారించడానికి తగుసూచనలు మైక్ ద్వారా తెలియజేస్తున్నామన్నారు. పాత మరుగుదొడ్లను రిపేర్ చేయించి, రంగులు వేయించడంతో పాటు నూతనంగా మూత్రశాల నిర్మాణం ప్రారంభించామని అన్నారు. బస్టాండ్ మరియు బస్సులలో క్యూఆర్ కోడ్ బోర్డులను ఏర్పాటు చేశామని, వాటి ద్వారా ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని అన్నారు. ప్రతిరోజూ మెకానికల్ సిబ్బంది, సూపెర్వైసోర్ల తో కలసి టెస్ట్ డ్రైవ్ చేసి, బస్సు కండిషన్ మెరుగు పరుస్తున్నామని వివరించారు. ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే డయల్ యువర్ డియం కార్యక్రమంలో పాల్గొని తమ దృష్టికి తేవాలని ఆయన కోరారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా

# యదేచ్చేగా రోడ్ల మీద ప్రయాణం...

**ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరి మీద ఫిర్యాదు చేయాలో అర్థం కాని అయోమయం.. లోక్ సత్తా..**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే14 :**

వినుకొండ దగ్గర్లో జరిగిన రోడ్డు ప్రమాదం కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వాటి గురించి మాట్లాడుకోవడం మినహా ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇవన్నీ నివారించతగిన ప్రమాదాలని భాను ప్రసాద్ అన్నారు. ప్రపంచంలో ఈ మాదిరిగా మరే దేశంలో రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణా నష్టం జరగట్లేదు అని అన్నారు. అయినా, అధికారులు అలసత్వం వీడి పటిష్టమైన చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారని అన్నారు. చిలకలూరిపేట పట్టణంలో వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా యదేచ్ఛగా తిరగడుతూ ప్రమాదాలకు కారణమవుతున్న పట్టించుకునే నాధుడే లేరని అన్నారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు వాడకుండా నేరాలకు పాల్పడిన, యాక్సిడెంట్స్ చేసి ఆపకుండా వెళితే ఎలా పట్టుకోగలుగుతారని అన్నారు? ప్రధాన రహదారులలో సైతం త్రిబుల్ రైడింగ్ చేస్తున్న, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న, మైనర్లు వాహనాలు నడుపుతున్న తగిన చర్యలు తీసుకోలేకపోవడం విచారకరమని అన్నారు. జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## శ్రీ కోదండరామ స్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఉదయగిరి పెన్ పవర్– మే 14**

కలిగిరి మండలం పెదపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కోదండరామస్వామి, నవమి ఉత్సవాలలో జరుగుతున్న రథోత్సవం కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. శ్రీ సీతా సమేత రామచంద్రమూర్తిని ఎమ్మెల్యే దర్శించి తరించారు. అనంతరం కొద్దిసేపు రథాన్నిలాగారు. పురోహితులు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో రామభక్త బృందం తదితరులు ఉన్నారు.





# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో డా.పాదర్తికి చిరు సత్కారం

**కావలి పెన్ పవర్- మే 14**

జ్ఞాని జైల్ సింగ్ నేషనల్ మెమోరియల్ అవార్డు పొందిన సందర్భంగా పాదర్తి నాగరాజును రెడ్ క్రాస్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య ప్రముఖులు, సేవాసత్పరులు, అందరివాడు, అమరావతి జ్యోతి, ఇజం టీవీ రిపోర్టర్ గా జర్నలిజం లో అతి కొద్ది సమయంలో మంచి పేరు సంపాదించుకున్న నంది అవార్డు గ్రహీత డాక్టర్ పాదర్తి నాగరాజు కి ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీజేయు ఆధ్వర్యంలో జ్ఞానీ జైల్ సింగ్ స్మారక జాతీయ అవార్డు పాదర్తి అందుకోవడం అభినందనీయం అని రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి పేర్కొన్నారు. రెడ్ క్రాస్ భవనం లో పాదర్తి నాగరాజు ని దుస్సాలువా తో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్



డీ.రవి ప్రకాష్, డాక్టర్ ముఫ్తీ ఖలీల్ అహ్మద్ ,మొఘల్ సలీమ్ భేగ్, ఆరికట్ల మధుసూదన్, ఒరుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

## రైతుల అభివృద్ధి చంద్రన్న కే సాధ్యం

### కావలి కాలువకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్.





**కావలి పెన్ పవర్- మే 14**

రైతన్నలకు ఎన్ని విధాల అండగా ఉంటామని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి చెప్పారు. బుధవారం ఆయన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తో కలిసి సంఘం వద్ద కావలి కాలువకు నీటిని విడుదల చేశారు. అక్కడికి చేరుకున్న రైతులు మహిళలు గంగమ్మకు జల హారతులు ఇచ్చారు. కావలి ఉదయగిరి నియోజకవర్గం లోని రైతులు రెండో కారు పంటలు వేసుకునేందుకు 650 క్యూసిక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులకు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుల అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే సాధ్యమన్నారు. రెండో కారు పంటకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలకు రైతులు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ తోపాటు సోమశిల అధికారులు అందరూ కూడా చర్చించుకొని మేము అందరం కూడా ఐఏబీలో తీర్మానం ప్రకారం నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. కావలి కాలువ కింద 74 వేల ఎకరాలు అనాధికరికంగా ఇంకో 24 ఎకరాలు ఉందన్నారు. కావలి ప్రాంతంలో ఉన్నటువంటి 52 చెరువులలో సగం చెరువులో నీళ్ల ఉండటంవల్ల రైతాంగం అంతా కూడా నార్లు పోసుకోవడం కూడా జరిగిందన్నారు. మేజర్, మైనర్ల కింద గాని ఉన్న రైతాంగానికి పంటలు పండించుకునేందుకు ఈరోజు వాటర్ విడుదల చేయడం జరిగిందన్నారు.. 8.7 టీఎంసీల నీటిని కావలి కాలువకు విడుదల చేయడం జరిగిందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులే రైతులని మేము నీరు ఇస్తాం మీరు పంటలు వేసుకోమని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. మెట్ట ప్రాంతానికి రెండోసారి పంటలకి నీరు ఇవ్వడం గతంలో ఎప్పుడు జరగలేదన్నారు. రైతులు నీటిని వృధా చేసుకోకుండా బాధ్యతగా పంటలకు ఉపయోగించుకోవాలన్నారు. నెల్లూరు జిల్లా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సీఎంఆర్ ద్వారా 1,25,000 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే సుమారు 3 కోట్ల 83 లక్షల వ్యయంతో కాలువలో సిల్క్ రిమూవ్ చేయడం జరిగిందన్నారు. రైతులందరూ కూడా పంటలు సకాలంలో పండించుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మేము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కావలి,జలదంకి,సంఘం మండలాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## రత్నమ్మ ఫౌండేషన్ ద్వారా

# ప్రతిభా పురస్కారాలు



**కావలి పెన్ పవర్- మే 14**

రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు విశ్రాంత లెక్చరర్ ఎంవి ప్రసాద్ రావు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు మరియు, ప్రైవేట్ పాఠ శాలలలోని విద్యార్థులకు 2024:25 సం లో జరిగిన ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల లో కావలి డివిజన్ స్థాయిలో 590 పైన మార్కులు సాధించిన విద్యార్థులకు బుధవారం మెమెంటో లు, జీప్ ఫైల్స్ ను ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆర్థో పెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య ద్వారా కారతాళధ్వనుల మధ్య అందించడమైనది. ఈ సందర్భంగా రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు యం వి. ప్రసాద్ రావు,వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. బాష మాట్లాడుతూ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దివంగత శ్రీమతి రత్నమ్మ జ్ఞాపకార్థముగ, విద్యార్థులకు వారిలో నైపుణ్యత, జిజ్ఞాశ, సృజనాత్మక శక్తీ, ప్రతిభ, పెంపొందించికొని, మంచి ఫలితాలు, సాధించుకొనుటకు, ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తు, బహుమతులు ఇస్తు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఈ ఆవకాశములను సద్వినియోగం చేసుకొని, మంచి ఫలితాలు సాధిస్తే అవే రత్నమ్మ కి మీరిచ్చే, ఘన మైన నివాళులు అని చెప్పారు. గౌరవ అతిథులు విశ్వశాంతి రమణయ్య, విశ్రాంత ఉపతాసీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అజిత్ బాబు,లెక్చరర్ చంద్రశేఖర్ రావు,హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాషా, మాట్లాడుతూ ఎక్కడ విద్య విరాజిల్లు తుందో అక్కడ అభివృద్ధి తాండవిస్తుంది అని విద్య అనే మేధాశక్తి తోనే ఎంతటి విజయాన్ని అయినా సాధించవచ్చును అన్నారు. ప్రసాద్ రావు నిర్వహిస్తున్న మంచి కార్యక్రమములు విద్యార్థి లోకానికి, ఎంతో ఉపయోగపడుతుంది అని తెలియచేశారు.

# మహిళ జీవన ఉపాధి పెంపొందించడంపై శిక్షణ కార్యక్రమం

## సంఘాల పనితీరును ప్రశంసించిన డీ.పీ.ఎం.లు





**కావలి రూరల్ - పెన్ పవర్- మే 14**

ఏపీ సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళల జీవన ఉపాధి లను పెంపొందించి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్తని తయారు చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో భాగంగా నెల్లూరు జిల్లాలో మొట్ట మొదటిగా కావలి మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం కావలి క్లస్టర్ హెడ్ క్వార్టర్ లో ఏసీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన 5 మండలాల పరిధిలోని ఏపీఎంలు, సి సి లు మరియు సిబ్బంది కి జిల్లా నుండి వచ్చిన బ్యాంకు లింకేజీ డిపియం. శ్రీనివాసులు, స్త్రీనిధి ఏ జి యం కామాక్షయ్య , ఐ బి .డి పి యం కామాక్షి ఏసీ ఎల్పీ అన్నువల్ క్రెడిట్ - లైవ్లీ హుడ్ ప్లాన్ పై ట్రేనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ట్రైనింగ్లు గ్రామం లో ఉన్నటువంటి ప్రతి స్వయం సహాయక సంఘం లో ఉన్న ప్రతి సభ్యురాలికి 2025-2026 ఆర్థిక సంవత్సరములో వారి కి కావలసిన కనీస అవసరాలు మరియు ఆదాయాన్ని పెంపొందించే విధంగా జీవన ఉపాధి కొరకు రుణ ప్రణాళిక ను వారే స్వయంగా తయారు చేసుకునేలా ఆ వివరాలన్నీ యప్ లో సబ్మిట్ చేసి తద్వారా గ్రామస్థాయి, మండల స్థాయి జిల్లా, రాష్ట్ర, స్థాయి ప్రణాళికని తయారు చేసుకునే విధంగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు. అందులో భాగంగా మధ్యాహ్నం నుంచి ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం 5 మండలాల సిబ్బంది రుద్రకోట గ్రామంలో క్షేత్ర స్థాయిలో కొన్ని గ్రూప్ లు మరియు సభ్యులతో కావలి క్లస్టర్ సిబ్బంది అందరూ పాల్గొని లైవ్లీ హుడ్ యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. అదేవిధంగా యప్ యొక్క పనితీరును కూడా పరిశీలించి దానిలో ఉన్న మెరిట్స్ డి మెరిట్స్ని తిరిగి మళ్ళీ జిల్లా స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలలో చర్చించడానికి ఈ ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. దానికి మోడల్ మండలం గాను మరియు రిసోర్స్ మండలం గాను ఉన్నటువంటి కావలి మండలాన్ని ఎంచుకొని ఇక్కడికి వచ్చామని తెలియజేశారు. వారికి సంబంధించిన ప్రణాళికని నమోదు చేసి సబ్మిట్ చేయడం జరిగిందని వచ్చిన డీపీఎం లు ఇక్కడ సంఘాల పనితీరు గురించి బాగా వర్క్ చేస్తున్నారని ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం పి.వి.కృష్ణారావు, సీసీలు రసూల్, బీవీ.ప్రసాద్ యస్.చిరంజీవి, ఎన్.మాల్యాద్రి, ఈ గ్రామ సంఘానికి సంబంధించిన అధ్యక్షురాలు జి.వజ్రమ్మ, వివో టి.నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు ఆదర్శం టీం సేవియర్స్

## టీం సేవియర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**కావలి పెన్ పవర్- మే 14**

నేటి యువతకు సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజషన్ (టీం సేవియర్స్) సేవలు ఆదర్శనీయమని ప్రభుత్వ ఖాజీ, సంఘ సేవకులు డాక్టర్ ముఫ్తి ఖలీల్ అహ్మద్ పేర్కొన్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాలలో భాగంగా బుధవారం టీం సేవియర్స్ అధ్యక్షులు మరియు రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు నల్లిపోగు ప్రణీత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముఫ్తి ఖలీల్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టీం సేవియర్స్ సేవలు అద్భుతమని అన్నారు. ఈ శిబిరంలో 30 మంది రక్తదానం చేయగా, ఆర్టీసీ ఉద్యోగి జె శ్రీనివాసులు రెడ్డి 34వ సారి, రెడ్ క్రాస్ ఉద్యోగి పద్మావతి 29వ సారి, టీం సేవియర్స్ సభ్యుడు కొండూరు వినీల్ మరియు ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయుడు నెల్లూరు సుభాష్ 20 వ సారి రక్తదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, డాక్టర్ పాములూరు శ్రీధర్, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, రక్తకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య, టీం సేవియర్స్ ధీరజ్, చరణ్, నాగేంద్ర, కరిష్మా, తనిష్క, యశస్విత తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు - కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం




**ఉదయగిరి పెన్ పవర్ - మే 14**

ఉదయగిరి మండల పరిధిలోని గడ్డంవారిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల హెచ్ఎం ఏ. మాలకొండయ్య, ఎస్ఎంసి చైర్మన్ రత్నయ్య అధ్యక్షతన గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజ్ ఆత్మకూరు లెక్చరర్ పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పదోతరగతి పాసైన విద్యార్థులకు మరియు10వ తరగతికి రాబోయే విద్యార్థులు అనగా ప్రస్తుతం 9వ తరగతి చదివిన విద్యార్థులకు, పేరెంట్స్ కు పాలిటెక్నికల్ మరియు కోర్సుల వల్ల వచ్చేటువంటి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆచరణాత్మక నైపుణ్యాలు, మరియు పరిశ్రమ సంబంధిత శిక్షణ లభిస్తాయని, పాలిటెక్నికల్ విద్య ద్వారా విద్యార్థులు సాంకేతిక రంగాలలో పనిచేయడానికి సంసిద్ధులవుతారని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలు విజ్ఞానాన్ని అందిస్తాయని, ఇవి ఉద్యోగం మార్కెటింగ్ లలో విద్యార్థులకు సిద్ధం చేస్తాయని, ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు, ఇంజనీరింగ్, నిర్మాణము ఇతర పరిశ్రమంలో చేయడానికి చాలా అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్తను పరామర్శించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి



**బిట్రగుంట పెన్ పవర్ మే 14**

బోగోలు మండలం బేతనిపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు; గోచిపాతల సంజయ్; అనారోగ్యంతో నెల్లూరులోని ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన విషయం బోగోలు మండలం అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు; కావలి ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి తెలపడంతో బేతనిపేట లోని వారి నివాసానికి వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా కావలి శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీఒక కుటుంబం అని సంజయ్ కు పార్టీ అండదండలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఆయనతో మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, మాజీ ఎంపీటీసీ చిలకపాటి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి; లేళ్ల పల్లి సుధీర్ బాబు, జనసేన నాయకులు సిద్దు, మహిళా నాయకురాలు అరుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు; తదితర నాయకులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న కాకర్ల

**సీతారాంపురం పెన్ పవర్-మే 14**

సీతారాంపురం మండలం బాలాయపల్లె గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎడమ తిరుపతి శ్రీమతి ఎడమ తిరుపతమ్మ దంపతుల ఏకైక కుమారుడు చిరంజీవి వెంకట ప్రవీణ్ కుమార్ వివాహ మహోత్సవంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. వరుడు చిరంజీవి వెంకట ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు నాయకులు బంధుమిత్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం మండల నాయకులు గ్రామ నాయకులు బంధుమిత్రులు ఉన్నారు.



# సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి

- 2 పేజి తరువాయి
ఆరోగ్యం మనం తినే తిండి, మన అలవాట్లు, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ప్రోటీన్లు అధికంగా ఉండే చికెన్, చేపలు, గుడ్లు వంటి ఆహారానికి ప్రాధాన్యత పెరుగుతోంది. గుడ్ల వినియోగం తగ్గిందని కొందరు మిత్రులు చెబుతున్నారు, దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నేను కూడా ఉదయం అల్పాహారంగా కేవలం ఆమ్లెట్ మాత్రమే తీసుకుంటాను, నా జీవనశైలిని పూర్తిగా మార్చుకున్నాను" అని ఆయన వివరించారు.ప్రోటీన్లతో పాటు, సమతుల ఆహారం కోసం సిరిధాన్యాలు (మిల్లెట్స్), పండ్లు, కూరగాయల వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ మార్పుల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉద్యానవన పంటలకు (హార్టికల్చర్) ప్రాధాన్యత పెరిగిందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు.

# ఎడిటర్ వ్యూ

## చినబాబు చేతిలోనే..

ఈ నెలలో మంత్రి నారా లోకేశ్ కు కీలక పదవి లభించనుంది. పార్టీ నేతల డిమాండ్ కు చంద్రబాబు ఓకే చెప్పినట్లు తెలిసింది. ఈ నెలలో టీడీపీ మహానాడు జరగనుంది. కడప జిల్లాలో నిర్వహించనున్న ఈ మహానాడులో అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పనుంది. ఇప్పటి వరకూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నారా లోకేశ్ అంతకంటే కీలకమైన పదవిని చేపట్టబోతున్నారన్న టాక్ పార్టీలో వినపడుతుంది. కార్యకర్తలు కూడా నారా లోకేశ్ నాయకత్వం కావాలని బలంగా కోరుకుంటుండటంతో ఈ మేరకు లోకేశ్ కు కీలకమైన పదవి కట్టబెట్టే అవకాశముందని తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే కొందరు నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఆయన నుంచి ఇంకా గ్రీన్ సిగ్నల్ రాకపోయినా ఖచ్చితంగా అంగీకరిస్తారన్న నమ్మకంతో పసుపు పార్టీ నేతలున్నారు. ఈరోజు జరిగే పొలిట్ బ్యూరో సమావేశంలో లోకేశ్ పదవి పై చర్చించనున్నారు.

**పార్టీల్లోనేరీ, ప్రభుత్వంలోనూ,**

ఎవరు అవునన్నా.. కాదన్నా నారా లోకేశ్ ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకం. ఆయన తన ముద్రను అన్ని రకాలుగా చూపించుకుంటున్నారు. దీంతో పాటు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు. నారా లోకేశ్ ఈ తరం నాయకుడు కావడంతో పాటు యూత్ కు కనెక్ట్ కావడంతో ఆయన ఇమేజ్ ను మరింత పార్టీ పరంగా పెంచాలన్న ప్రయత్నంలో పార్టీ నేతలున్నారు. చంద్రబాబు నాయుడు కూడా ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తూ ఇటు పార్టీ కార్యక్రమాలను చక్కబెట్టలేకపోతున్నారు. చంద్రబాబు కూడా వీలయినంత వరకూ జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు నియోజకవర్గాల్లోనూ ముఖ్య కార్యకర్తలతో సమావేశమవుతున్నప్పటికీ లోకేశ్ అయితే బాగుంటుందన్న సూచనలు బలంగా వినిపిస్తున్నాయి. పొలిట్ బ్యూరోతో పాటు పార్టీలోనూ యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. సీనియర్లకు మాత్రం సలహాలు, సూచనలు అందించేలా ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయనున్నారు.

**ఉప ముఖ్యమంత్రి పదవి విషయంలో...**

అయితే మొన్నటి వరకూ ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు బాగానే వినిపించాయి. అయితే ఆ సౌండ్ ను మాత్రం చంద్రబాబు సమర్థవంతంగా కొంత అణిచి వేయగలిగారు. కొందరు ఒక అడుగుముందుకు వేసి కాబోయే ముఖ్యమంత్రి అని సంబోధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేత చీవాట్లు కూడా తిన్నారు. అయితే పార్టీలో భవిష్యత్ అంతా లోకేశ్ దే ఉంటుందని భావించిన నేతలు ఏ మాత్రం వెనక్కు తగ్గడం లేదు. డిప్యూటీ సీఎం అంటే కొన్నిఆటంకాలు ఉండవచ్చని, కానీ పార్టీ విషయంలో మాత్రం లోకేశ్ కు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని అంటున్నారు. నిత్యంకార్యకర్తలకు అందుబాటులో ఉండే లోకేశ్ కు కీలక పదవి ఇస్తేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని చంద్రబాబు చెవిలో మరీ చెప్పే వారి సంఖ్య ఎక్కువవుతుంది.

**పార్టీ పగ్గాలు...**

మహానాడులో పార్టీ పగ్గాలు ఇక లోకేశ్ చేతికి అందేలా పదవిని రెడీ చేస్తున్నారట. ఇప్పటికే పార్టీ అంతా లోకేశ్ కనుసన్నల్లోనే నడుస్తుంది. అయితే అధికారికంగా దానికి ముద్ర పడాలంటే కీలకమైన పదవి అప్పగించాలన్న డిమాండ్ ఊపందుకోవడంతో పాటు లోకేశ్ అయితేనే కార్యకర్తలు కూడా హ్యాపీగా ఫీలవుతారన్న అభిప్రాయం పార్టీలో బలంగా వినిపిస్తుంది. అందుకే కడప జిల్లాలో ఈ నెలలో జరిగే మహానాడులో లోకేశ్ కు కీలక పదవిని అప్పగించే యోచనలో చంద్రబాబు కూడా ఉన్నట్లు తెలిసింది. దీంతో ఇక అధికారికంగా లోకేశ్ పార్టీలో మరింత కీలకంగా నిర్ణయాత్మక శక్తిగా చినబాబు మారనున్నారన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. ఈరోజు జరిగే పొలిట్ బ్యూరో సమావేశంలో దీనిపై చర్చించి ఆమోద ముద్ర వేసే అవకాశాలున్నాయి.

## మాచర్ల మున్సిపాలిటీ చైర్మన్ గా తురకా కిశోర్ ను

# తొలగించిన కూటమి ప్రభుత్వం

- 2 పేజి తరువాయి
ముఖ్యంగా కౌన్సిల్ సమావేశాలకు హాజరుకాకపోవడం వంటి అంశాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఏపీ మున్సిపల్ చట్టంలోని సెక్షన్ 16(1)(కె) నిబంధనలను తురకా కిశోర్ ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో అతడిని పదవి నుంచి తప్పిస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. తురకా కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు కూడా ప్రభుత్వం వెల్లడించింది.గతంలో చైర్మన్ అధికారాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై తురకా కిశోర్‌కు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ నోటీసులపై అతడి నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో, తాజా పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ ఈ తొలగింపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ పరిణామం మాచర్ల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తదుపరి చైర్మన్ ఎంపిక ప్రక్రియపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో... టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమలపై తురకా కిశోర్ దాడి చేయడం సంచలనం సృష్టించింది. కిశోర్ పై 10 వరకు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. వాటిలో మూడు హత్యాయత్నం కేసులు కాగా, మరో 7 ఇతర కేసులు ఉన్నాయి. కిశోర్ ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు.

## వైసీపీకి మరో భారీ షాక్.. కడప మేయర్ పదవి నుంచి తొలగింపు

- 2 పేజి తరువాయి
అక్రమంగా కాంట్రాక్టులు కట్టబెట్టడంపై గత మార్చి 24న సురేశ్‌బాబుకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఇప్పటికే ఆయనపై రూ. 35లక్షల మేర అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. గతేడాది డిసెంబర్ 23న ఏడుగురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. అయితే, వారిని సురేశ్‌బాబు సస్పెండ్ చేయడం తీవ్ర రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆయనను విజిలెన్స్ నివేదిక ఆధారంగా మేయర్ బాధ్యతల నుంచి తప్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## గాజాలో దారుణం వైమానిక దాడిలో

# 48 మంది పౌరుల మృతి

- 2 పేజి తరువాయి
మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్-అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం.

మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.

## శత్రు డ్రోన్లకు చెక్!

# 'భార్గవాస్త్ర' ప్రయోగం విజయవంతం

- 2 పేజి తరువాయి
ఈ అత్యాధునిక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇటీవలి కాలంలో పెరుగుతున్న డ్రోన్ల ముప్పును ఎదుర్కోవడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.ఒడిశాలోని గోపాల్‌పుర్ వద్ద గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ పరీక్షలు జరిగినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు తెలిపారు. మొత్తం మూడు దశల్లో ట్రయల్స్ నిర్వహించగా, అన్నింటిలోనూ 'భార్గవాస్త్ర' తన లక్ష్యాలను కచ్చితంగా ఛేదించినట్లు వెల్లడించారు. మొదటి రెండు పరీక్షల్లో ఒక్కో మైక్రో రాకెట్‌ను ప్రయోగించగా, మూడో విడతలో రెండు రాకెట్లను కేవలం రెండు సెకన్ల వ్యవధిలో ప్రయోగించి, డ్రోన్ల సమూహాన్ని విజయవంతంగా నిర్వీర్యం చేశారు.

**2.4 కిలోమీటర్ల దూరం నుంచే శత్రు డ్రోన్లను గుర్తించే భార్గవాస్త్ర**

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, డ్రోన్ల ద్వారా ఎదురవుతున్న భద్రతా సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థను రూపొందించారు. 'భార్గవాస్త్ర' వ్యవస్థ శత్రు డ్రోన్లను సుమారు 2.5 కిలోమీటర్ల దూరం నుంచే గుర్తించి, మైక్రో రాకెట్ల సాయంతో వాటిని కూల్చివేయగలదు. దీనిలోని శక్తివంతమైన రాడార్ వ్యవస్థ 6 నుంచి 10 కిలోమీటర్ల పరిధిలోని గగనతల ముప్పులను పసిగట్టగలదు.

ఈ వ్యవస్థలో రెండు అంచెల రక్షణ ఉంటుంది. మొదటి అంచెలో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లు ఉంటాయి. ఇవి 20 మీటర్ల పరిధిలోని డ్రోన్ల గుంపును నాశనం చేస్తాయి. రెండో అంచెలో ఉండే గైడెడ్ మైక్రో క్షిపణులు నిర్దేశిత లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదిస్తాయి. తక్కువ ఖర్చుతో, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన 'భార్గవాస్త్ర' సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులోని పర్వత ప్రాంతాలు, కొండల ప్రదేశాల్లో కూడా సమర్థవంతంగా పనిచేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఆత్మనిర్భర్ కార్యక్రమంలో దీన్ని కీలక పరిణామంగా భావిస్తున్నారు.

## సింధూ జలాలపై కాళ్ల బేరానికి పాకిస్థాన్!

- 2 పేజి తరువాయి
ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది.సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది.అయితే, ఈ విషయంలో భారత్ తన వైఖరిని ఇదివరకే స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్‌తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

## భూమికి అదే డెడ్ లైన్... జపాన్ పరిశోధకుల అధ్యయనం

- 2 పేజి తరువాయి
(భూమి ఆక్సిజన్ సహిత వాతావరణ భవిష్య జీవితకాలం) పేరుతో ప్రచురితమయ్యాయి. టోక్యోలోని టోహో విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కజుమి ఒజాకి నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం, సూర్యుడి వయసు పెరిగే కొద్దీ భూ వాతావరణంలో సంభవించే మార్పులను అంచనా వేయడానికి సుమారు 400,000 అనుకరణలు (సిమ్యులేషన్లు) నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా భూమిపై ఆక్సిజన్ స్థాయిలు గణనీయంగా పడిపోయే సమయం గురించి ఒక అంచనాకు వచ్చారు.

**ఆక్సిజన్ క్షీణతకు కారణాలు:**

ఈ అధ్యయనం ప్రకారం, సూర్యుడు వయసు పైబడే కొద్దీ క్రమంగా మరింత వేడిగా, ప్రకాశవంతంగా మారతాడు. ఈ సౌర వికిరణం పెరుగుదల భూమి వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుంది, ఇది పలు మార్పులకు దారితీస్తుంది:

నీరు ఆవిరైపోవడం: పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా భూమిపై ఉన్న జలాశయాల నుండి నీరు వేగంగా ఆవిరై, వాతావరణంలో నీటి ఆవిరి స్థాయిలు పెరుగుతాయి.

ఉష్ణోగ్రతల పెరుగుదల: భూ ఉపరితల ఉష్ణోగ్రతలు పెరిగి, జీవరాశి మనుగడకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడతాయి.

కార్బన్ చక్రానికి అంతరాయం: అధిక వేడి కార్బన్ చక్రాన్ని బలహీనపరుస్తుంది. వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ )ను నియంత్రించడంలో ఈ చక్రం కీలక పాత్ర పోషిస్తుంది.

మొక్కలు నశించడం: కార్బన్ చక్రం దెబ్బతినడంతో, కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే మొక్కలు నశించిపోతాయి, ఫలితంగా ఆక్సిజన్ ఉత్పత్తి నిలిచిపోతుంది.

**వాతావరణంలో మార్పులు:**

కార్బన్ చక్రం క్షీణించిన తరువాత, భూ వాతావరణం అధిక మీథేన్, తక్కువ ఆక్సిజన్‌తో కూడిన ఆదిమ కాలం నాటి భూమి స్థితికి చేరుకుంటుందని పరిశోధన వెల్లడించింది. కిరణజన్య సంయోగక్రియ చేసే జీవుల విస్తరణ కారణంగా భూమి వాతావరణం ఆక్సిజన్‌తో సమృద్ధిగా మారిన 'గ్రేట్ ఆక్సిడేషన్ ఈవెంట్'కు ముందున్న పరిస్థితులను ఇది పోలి ఉంటుంది. ఒక కీలక దశకు చేరుకున్న తర్వాత, కొన్ని వేల సంవత్సరాల వ్యవధిలోనే భూమిపై ఆక్సిజన్ వేగంగా క్షీణిస్తుందని సిమ్యులేషన్లు అంచనా వేస్తున్నాయి. ఆక్సిజన్ తగ్గడంతో పాటు మీథేన్ వాయువు స్థాయిలు గణనీయంగా పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో మానవులతో సహా సంక్లిష్టమైన ఏరోబిక్ (ఆక్సిజన్‌పై ఆధారపడే) జీవులు మనుగడ సాగించడం అసాధ్యమని శాస్త్రవేత్తలు తెలిపారు.

గతంలో కొన్ని శాస్త్రీయ నమూనాలు, భూమిపై జీవరాశి మరో రెండు బిలియన్ సంవత్సరాల వరకు మనుగడ సాగిస్తుందని అంచనా వేశాయి. అయితే, ఈ నూతన అధ్యయనం ఆక్సిజన్ ఉత్పత్తి అంతమయ్యే సమయాన్ని మరింత ముందుకు తెచ్చింది. భూమిపై జీవరాశి అంతిమ వినాశం గురించి తెలిసినప్పటికీ, ఆక్సిజన్ క్షీణత ఎప్పుడు, ఎలా జరుగుతుందనే కచ్చితమైన వివరాలు ఇప్పటివరకు అస్పష్టంగానే ఉన్నాయని కజుమి ఒజాకి నొక్కిచెప్పారు. ఈ తాజా పరిశోధన, అధునాతన సూపర్ కంప్యూటర్ సిమ్యులేషన్ల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పిస్తోందని ఆయన వివరించారు.

## రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

- 2 పేజి తరువాయి
587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు,

పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ చైర్మన్‌కు వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 65వేల కోట్లతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు రాగా, కనిగిరిలో తొలిప్లాంట్ కు మంత్రి లోకేశ్ ఇటీవల భూమిపూజ చేశారు. టాటా పవర్ (7వేల మెగావాట్లు, రూ.49వేల కోట్ల పెట్టుబడి), ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు (రూ.1.86 లక్షల కోట్లు), వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికా (10వేల మెగావాట్లు, రూ. 50వేల కోట్లు), ఎస్ఎఈఎల్ ఇండస్ట్రీస్ (1200 మెగావాట్లు, 6వేలకోట్ల పెట్టుబడులు), బ్రూక్ ఫీల్డ్ (8వేల మెగావాట్లు, రూ.50వేలకోట్ల పెట్టుబడి) తదితర ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలవనుంది.

## ఈతకు వెళ్లి చెరువులో గల్లంతైన ఐదుగురు చిన్నారులు..

# కడప జిల్లాలో తీవ్ర విషాదం

- 2 పేజి తరువాయి
ఐదుగురు చిన్నారులలో నలుగురు బంధువుల ఇంటికి వచ్చిన వారే కావడం గమనార్హం. ఆడుకోవడానికి వెళ్లిన బాలురు చీకటి పడుతున్నా తిరిగి రాకపోవడంతో మల్లేపల్లెలో కలకలం రేగింది. వారిని వెతుక్కుంటూ వెళ్లిన కుటుంబ సభ్యులు, బంధువులకు చెరువు ఒడ్డున పిల్లల బట్టలు కనిపించాయి.దీంతో వెంటనే అధికారులకు సమచారం అందించగా.. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అధికారులు గజ ఈతగాళ్లను పిలిపించి చెరువులో గాలింపు చేపట్టారు. రాత్రి వరకు నాలుగు మృతదేహాలు బయటపడగా.. మరో బాలుడి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో చనిపోయిన వారిని దీక్షిత్, తరుణ్, పార్థు, చరణ్ గా గుర్తించారు. మరో బాలుడు హర్ష ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. చనిపోయిన పిల్లలంతా పన్నెండేళ్లలోపు చిన్నారులేనని తెలిపారు. కాగా, మృతదేహాలు బయటపడడంతో చిన్నారుల తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి.

**ఓ బాలుడి ఏడుపు మరో బాలుడిని కాపాడింది..**

చెరువులో ఈత కోసం మొత్తం ఏడుగురు బాలురు వెళ్లారని గ్రామస్థులు తెలిపారు. అయితే, మార్గమధ్యలో ఓ బాలుడు ఏడ్వడం మొదలుపెట్టాడు. దీంతో ఏడుస్తున్న ఆ బాలుడిని తీసుకుని మరొక బాలుడు వెనుతిరిగారు. దీంతో వారిద్దరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు.

## నూతన సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్... శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ

- 2 పేజి తరువాయి
తొలి బౌద్ధ మతస్థుడు కావడం, అలాగే షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి ఈ స్థాయికి చేరిన రెండో వ్యక్తి కావడం విశేషం.నిబంధనల ప్రకారం, రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో రాష్ట్రపతి, జస్టిస్ గవాయ్‌తో భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఇతర న్యాయ ప్రముఖులు, ఉన్నతాధికారులు మరియు జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరైనట్లు సమాచారం. ఈ సందర్భంగా నూతన సీజేఐ బీఆర్ గవాయ్ కి ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. "భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ఆయన పదవీకాలం అత్యంత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

# ఐపీఎల్‌తో ప్రపంచ క్రికెట్ బిజీ బిజీ.. ఐసీసీ అవార్డు గెలుచుకున్న బంగ్లాదేశ్ ఆల్ రౌండర్




**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ మెహిదీ హసన్ మీరాజ్ 2025 ఏప్రిల్ నెలకు గాను ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకున్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శనకు గాను ఈ బంగ్లా ఆల్ రౌండర్ కు ఐసీసీ అవార్డు వరించింది. నామినీలుగా ఎంపికైన జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజారబానీ, న్యూజిలాండ్‌కు పేసర్ బెన్ సియర్స్‌లను ఓడించి ఈ అవార్డు గెలుచుకున్నాడు. మెహదీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకోవడం ఇదే తొలిసారి. బంగ్లాదేశ్ తరపున ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్ ఈ ఘనత సాధించిన మూడో క్రికెటర్.

"ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలుచుకోవడం అద్భుతమైన గౌరవం. 2016 ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎంపికవడం నా కెరీర్ ప్రారంభంలో గొప్ప మలుపు. ఈ అవార్డు కూడా అంతే ప్రత్యేకమైనదిగా అనిపిస్తుంది. ఐసీసీ నుండి ఇలాంటి గుర్తింపు నా దేశం కోసం మరింత కష్టపడి, నిలకడ ప్రదర్శన ఇవ్వడానికి నన్ను ప్రేరేపిస్తుంది. నా సహచరులు, కోచ్‌లు, అభిమానులకు నేను కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. ఈ అవార్డు వారందరికీ కూడా చెందుతుంది" అని మెహదీ హసన్ ఒక ప్రకటనలో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. జింబాబ్వే సిరీస్‌లో మీరాజ్ అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్, బౌలింగ్ లో రాణించి ఆల్ రౌండర్ గా అదరగొట్టాడు. టెస్ట్ సిరీస్‌లో 38.66 సగటుతో 116 పరుగులు చేయడమే కాకూండా 11.86 సగటుతో 15 వికెట్లు పడగొట్టాడు.సిల్హెట్‌లో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ మూడు వికెట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ.. మెహిదీ రెండు ఇన్నింగ్స్ ల్లో 10 వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్ లో 52 పరుగులకు 5 వికెట్లు.. రెండో ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 5 వికెట్లు పడగొట్టాడు.

చట్టోగ్రామ్‌లో జరిగిన రెండో టెస్టులో ఈ ఆల్ రౌండర్ మ్యాచ్ విన్నింగ్ పెర్ఫార్మెన్స్ తో అదరగొట్టాడు. బ్యాటింగ్ లో 162 బంతుల్లో 104 పరుగులు చేసి టెస్ట్ క్రికెట్‌లో అతని రెండవ సెంచరీని నమోదు చేశాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 32 పరుగులకు 5 వికెట్లు తీసి బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. మహిళల విభాగంలో, స్కాట్లాండ్ కెప్టెన్ కాథరిన్ బ్రైస్ ఏప్రిల్ నెలలో ఐసీసీ మహిళా క్రీడాకారిణిగా ఎంపికైంది.

# కోహ్లితో ఆ కోరిక తీరనందుకు బాధగా ఉంది: ఆస్ట్రేలియా దిగ్గజ ఓపెనర్ ఎమోషనల్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ నిర్ణయం ప్రపంచ క్రికెట్ కు ఆశ్చర్యాని కలిగించింది. ఫిట్ నెస్.. ఫామ్.. అనుభవం ఇలా ఏ రకంగా చూసుకున్నా కోహ్లీ టెస్ట్ క్రికెట్ లో కొనసాగడానికి అర్హుడు. విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ పై ప్రపంచ క్రికెట్ తో పాటు ఇతర రంగంలోని టాప్ క్రీడాకారులు స్పందించారు. కోహ్లీ క్రికెట్ లో చూపించిన ప్రభావం గురించి గొప్పగా మాట్లాడారు. ఆస్ట్రేలియా దిగ్గజ ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఎమోషనల్ పోస్ట్ చేశాడు. కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పడంతో ఈ మాజీ ఆసీస్ సంతృప్తికరంగా లేనట్టు కనిపిస్తోంది. "విరాట్ టెస్ట్ ఫార్మాట్ కు అద్భుతమైన రాయబారి. నేను చూసిన ఆటగాళ్లలో అతను అత్యంత కష్టపడి పనిచేసే స్వభావం కలవాడు. మేము ప్రత్యర్థి జట్ల కోసం ఆడుతూ ఉండవచ్చు కానీ నేను అతనిలో ఎప్పుడూ గౌరవించేది అతని వైఖరి, ఆత్మవిశ్వాసం. నన్ను అడిగితే నేను కనీసం ఒక్కసారైనా విరాట్‌తో ఒకే జట్టులో ఆడాలని అనుకున్నాను. అలా చేస్తే బాగుండేది. నా జీవితంలో ఒక ఆటగాడిగా కోహ్లీతో కలిసి ఒక జట్టు తరపున ఆడలేకపోవడం నా నెరవేరని కోరికలలో ఒకటిగా మిగిలిపోతుంది" అని వార్నర్ రెవ్‌స్పోర్జ్‌తో అన్నారు. దశాబ్దకాలంగా కోహ్లీ, వార్నర్ ఐపీఎల్ లో

**ప్రత్యర్థులుగా ఆడినా.. కలిసి ఒకే జట్టు తరపున ఆడే అవకాశం ఇప్పటివరకూ రాలేదు.**

కోహ్లీ రిటైర్మెంట్ వేడుకలు గ్రాండ్ గా జరగనున్నాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. ఫ్యాన్స్ కోహ్లీకి టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత అతని ఓ రేంజ్ లో సెండ్ ఆఫ్ ఇవ్వాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఫ్యాన్స్ ఒక సర్ ప్రైజ్ ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది.కోహ్లీ ఫ్యాన్స్ వైట్ జెర్సీలను ధరించి గ్రాండ్ గా నివాళులు ఇవ్వాలని భావిస్తున్నారు. ఈ వైట్ జెర్సీ వెనక కోహ్లీ నెంబర్ 18 ఉండబోతున్నట్టు సమాచారం. అదే జరిగితే చిన్నస్వామి స్టేడియం కోహ్లీ నినాదాలతో దద్దరిల్లడం గ్యారంటీగా కనిపిస్తుంది.

ఐపీఎల్ 2025లో కోహ్లీ 505 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల లిస్ట్ లో నాలుగో స్థానంలో నిలిచాడు. కోహ్లీ టెస్ట్ కెరీర్ విషయానికి వస్తే ఇండియా తరపున 123 టెస్టులు ఆడి 9230 రన్స్ చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 ఫిఫ్టీలు ఉన్నాయి. 'టెస్ట్ క్రికెట్‌లో తొలిసారి బ్యాగీ బ్లూ (ఇండియా క్యాప్) పెట్టుకొని14 ఏండ్లు గడిచాయి.

# రికార్డ్ సృష్టించిన రవీంద్ర జడేజా

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత జట్టు స్టార్ క్రికెటర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. తాజాగా ఐసీసీ విడుదల చేసిన టెస్ట్ ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ లో తొలి స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అదే సమయంలో సుదీర్ఘ కాలం పాటు అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆటగాడిగా రికార్డుకెక్కాడు. 1,151 రోజులుగా జడ్డూ ఈ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక, తాజా ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా (400 పాయింట్లు) తర్వాత రెండో స్థానంలో బంగ్లాదేశ్‌కు చెందిన మెహదీ హసన్ మీరాజ్ (327 పాయింట్లు) ఉంటే... దక్షిణాఫ్రికా ఆటగాడు మార్కో యన్సెన్ (294 పాయింట్లు) మూడో ర్యాంక్‌లో ఉన్నాడు. అలాగే ఆస్ట్రేలియాకు చెందిన పాట్ కమ్మిన్స్, బంగ్లాకు చెందిన షకీబ్ అల్ హసన్ టాప్-5 జాబితాలో ఉన్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, టాప్ 10లో ఉన్న ఏకైక భారత ఆల్ రౌండర్ జడేజానే.



ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న ప్లేయర్లు వీరే

రవీంద్ర జడేజా (భారతదేశం) - 400 పాయింట్లు
మెహదీ హసన్ మిరాజ్ (బంగ్లాదేశ్) - 327 పాయింట్లు
మార్కో యన్సెన్ (దక్షిణాఫ్రికా) - 294 పాయింట్లు
పాట్ కమ్మిన్స్ (ఆస్ట్రేలియా) - 271 పాయింట్లు
షకీబ్ అల్ హసన్ (బంగ్లాదేశ్) - 253 పాయింట్లు
జాసన్ హెూల్డర్ (వెస్టిండీస్) - 249 పాయింట్లు
జో రూట్ (ఇంగ్లాండ్) - 247 పాయింట్లు
గస్ అట్కిన్సన్ (ఇంగ్లాండ్) - 240 పాయింట్లు
బెన్ స్టోక్స్ (ఇంగ్లాండ్) - 235 పాయింట్లు
క్రిస్ వోక్స్ (ఇంగ్లాండ్) - 225 పాయింట్లు



నాక్షి చౌదరి గ్లామరస్ మెటాలిక్ డ్రెస్‌లో అదరగొట్టింది

# కార్తీ లైనప్ లో అన్ని సీక్వెల్సా?



ప్రస్తుతం ఇండియన్ సినిమాలో సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఒక సినిమాను స్టార్ట్ చేయడం ఆ తర్వాత లెంగ్త్ ఎక్కువైందని దాన్ని రెండు భాగాలుగా చేయడం ఫ్యాషనైపోయింది. ఇలా చేయడం వల్ల నిర్మాతలకు కూడా బిజినెస్ జరుగుతుండటంతో వారు కూడా సీక్వెల్స్ కు సై అంటున్నారు.ఈ నేపథ్యంలో ముందు సినిమా హిట్ అయితే సీక్వెల్ కు నెక్ట్స్ లెవెల్ క్రేజ్ ఉంటుంది. అదే ఫస్ట్ భాగమే ఆడియన్స్ ను మెప్పించలేకపోతే వాటికి సీక్వెల్స్ చేయడం ఎందుకులే అని లైట్ తీసుకుంటున్నారు. ప్రస్తుతం పలు ఇండస్ట్రీల నుంచి ఎన్నో సినిమాలకు సీక్వెల్స్ అనౌన్స్ చేశారు. అయితే వాటిలో ఎక్కువ సీక్వెల్స్ మాత్రం తమిళ హీరో కార్తీ అకౌంట్ లోనే ఉన్నాయి.

కార్తీకి తమిళంతో పాటూ తెలుగులో కూడా మంచి క్రేజ్ ఉంది. ప్రతీ సినిమాకూ తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకోవడంతో పాటూ తెలుగులో మాట్లాడుతూ ఆడియన్స్ ను మెప్పించే కార్తీకి టాలీవుడ్ లో ఓ సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ప్రస్తుతం కార్తీ పలు సినిమాలతో బిజీగా ఉంటూ చేతిలోని సినిమాలను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని చూస్తున్నాడు.ఇండియన్ సినిమాలో రానున్న ఎక్కువ సీక్వెల్స్ కార్తీ నుంచే రానున్నాయనే వార్త ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం కార్తీ సర్దార్ సినిమాకు సీక్వెల్ గా సర్దార్2 చేస్తున్న సంగతి తెలిసిందే. దాంతో పాటూ అతని లైనప్ లో ఖైదీ2 కూడా ఉంది. వీటితో పాటూ ఖాకీకి సీక్వెల్ కూడా రానుందంటున్నారు. యుగానికి ఒక్కడు సీక్వెల్ లో కూడా కార్తీ నటించే అవకాశముందంటున్నారు. అన్నీ బావుండి కంగువా2 తెరకెక్కితే అందులో కార్తీ ఉంటాడని స్పెషల్ గా చెప్పే పన్లేదు. కానీ కంగువ సినిమా భారీ డిజాస్టర్ అయిన నేపథ్యంలో కంగువ2 ఉండే ఛాన్స్ లేదు. వీటతో పాటూ రీసెంట్ గా హిట్3 క్లైమాక్స్ లో కనిపించి హిట్4లో తానే హీరో అని చెప్పకనే చెప్పాడు కార్తీ. సో మొత్తానికి కార్తీ లైనప్ లో ఎక్కువగా సీక్వెల్సే ఉన్నాయని చెప్పొచ్చు.

ఐశ్వర్య రాజేష్: గ్రేస్‌తో మెరుస్తున్న స్టైల్ ఐకాన్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com